

2లో...

## హాస్టల్లో అరాచకం.!

విద్యార్థినిని విచక్షణ రహితంగా చితకబాదిన వార్డెన్...

విచారణ జరిపిన

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 30, డిసెంబర్ 2025 | 16 పేజీలు


# గార్ల మండలంలో.. విషాద ఛాయలు

- అమెరికా రోడ్డు ప్రమాదంలో గార్ల యువతులు మృతి
- ఉన్నత చదువులకై అమెరికా వెళ్లి కానరాని లోకానికి వెళ్లిన యువతులు
- శోకసముద్రంలో మునిగిన కుటుంబం, గార్ల మండలం

**గార్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన ఇద్దరు యువతులు అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గార్ల మండల కేంద్రానికి చెందిన మీసేవ కేంద్రం నిర్వహకులు పుల్లఖండం నాగేశ్వరరావు-సరిత దంపతుల కుమార్తె మేఘన(25), మండలంలోని ముల్కనూరు ఉపసర్పంచ్ కడియాల కోటేశ్వరరావు-రేణుక  దంపతుల కూతురు భావన(24) ఇద్దరు యువతులు ఉన్నత చదువులకై కానరాని దేశం అమెరికాకు వెళ్లారు. ఈ మద్యకాలంలో ఎం.ఎస్ పూర్తి చేసుకొని ఉద్యోగ అన్వేషణలో ఉన్నారు. పట్టణాలను సందర్శించుటకు వీకేండ్ ట్రిప్ కోసం కాలిఫోర్నియాలో యాత్రకు వెళ్లగా రోడ్డు ప్రమాదంలో మృత్యు కభలించింది. ఈ మరణవార్త విన్న కుటుంబ సభ్యులతో పాటు గార్ల మండలం శోకసముద్రంలో మునిగింది. లక్షల రూపాయలు ఖర్చుచేసి అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లి రోడ్డు ప్రమాధంలో కానరాని లోకానికివెళ్లడంతో కుటుంబ సభ్యులు జీర్ణించుకోలేక గుండెలు బాదుకుంటూ రోదించిన తీరు అందరిని కలచివేసింది.



2లో..


2లో..

# ఇంటర్ అడ్మీషన్ల పేరుతో.. తల్లిదండ్రులకు ఎర..!

- ఫోన్లుచేసి సతాయిస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు
- తలలు పీక్కుంటున్న తల్లిదండ్రులు

**జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చినెలలో జరగనున్నాయి. దాదాపుగా రెండున్నర నెలలు పరీక్షలకు సమయం ఉంది. దీనిని ఆసరా చేసుకున్న ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలు పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లుచేసి తమ విద్యాసంస్థల్లో చేర్పించాలని సతాయిస్తున్నారని తల్లిదండ్రులు వాపోయారు. ఇంకా రెండున్నర నెలలు పైబడి పది పబ్లిక్ పరీక్షలు జరగాల్సి ఉండగా ఇప్పటినుంచే ప్రైవేటు -కార్పోరేట్ విద్యాసంస్థల నిర్వాహకంతో తల్లిదండ్రులు ఆశ్చర్యాన్ని వ్యక్తంచేస్తున్నారు.


2లో..

# గడువులోపు పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. సోమవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని మూడు షిఫ్ట్ లలో పనులు చేయాలని జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందని,ఆలయం ఫ్లోరింగ్ పనులలో వేగం పెంచాలని,గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని,ప్రధాన ద్వారం వద్ద సహజసిద్ధంగా ఉండే విధంగా కంక వనంతో సుందరీకరణ పనులు

## గార్ల మండలంలో విషాద ఛాయలు

**కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపి కవిత:**

అమెరికాలోని కాలిఫోర్నియా నగరంలో రోడ్డు ప్రమాధంలో మృతిచెందిన యువతుల కుటుంబ సభ్యులను మానుకోట మాజీ ఎం.పి మాలోతు కవిత పరామర్శించారు. మృత్యువుకుగల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ మనోధైర్యం కల్పించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగాఉండాలని, మృతదేహాలను స్వగ్రామాలకు రప్పించడం, ఇతర సహాయ చర్యలకు అమెరికాలోనిమిత్రులు, బిఆర్ఎస్ విభాగం తగిన సహకారం అందిస్తుందని భరోసా కల్పించారు. మేజర్‌పంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరాం, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, ఆయా పార్టీల నాయకులు, ప్రముఖులు మృతులకుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## ఇంటర్ అడ్మీషన్ల పేరుతో తల్లిదండ్రులకు ఎర..!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషన్లకోసం ఇప్పటినుంచే కార్పోరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు ఇప్పటికే పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల స్కూళ్లకు వెళ్లి ఆయా విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ల డేటాను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. జనగామ జిల్లా వ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్ నగరాలకు చెందిన నారాయణ, శ్రీచైతన్య, ఎస్ఆర్, వీఆర్, ఇంపల్స్, ఎస్ఆర్ శ్రీగాయత్రి తదితర విద్యాసంస్థల పీఆర్వోలు కొంతమంది, లెక్చరర్లు ఇప్పటినుంచి మొదటి సంవత్సరం అడ్మీషన్లకోసం కసరత్తు ప్రారంభించారు. ఆయా విద్యాసంస్థలకు చెందిన ప్రతినిధులకు అడ్మీషన్లు చేయాలనే నిబంధనలు ఆయా విద్యాసంస్థలు విధించడంతో ఆయా సంస్థలకు చెందిన ప్రతినిధులు ఇంటింటి బాట పట్టారు.

**– ఫీజు రాయితీలు.. తాయిళాలు..:**

ఆయా కార్పోరేట్ విద్యాసంస్థలు నిర్వహించే ఎంట్రెన్స్ టెస్టులలో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా వచ్చిన మార్పులను బేస్ చేసుకుని రాయితీలు ఇస్తామని ముందస్తుగానే తల్లిదండ్రులకు ఎరవేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్ అడ్మీషన్లకోసం ఇప్పటి నుంచే ఎంట్రెన్స్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మరోపక్క విద్యార్థుల తల్లిదండ్రులచే అడ్మీషన్ అప్లికేసన్లకోసం ఒక్కొక్కరి వద్దనుంచి కొంతమేరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

**పరీక్షలకు ముందే చుక్కలుచూపిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలు..:**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చినెలలో జరుగనున్నాయి. ఇప్పటినుంచి ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లకోసం నానా యాతన పడుతున్నారు. కొంతమంది విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులకు డిస్కౌంట్‌ల పేరిట ఆశచూపించి ఎలాగోలాగా అడ్మిషన్లు అయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగకుండానే ఇలా ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకోసం కార్పోరేట్ విద్యాసంస్థల ప్రతినిధులు ఫోన్లద్వారా చుక్కలు చూపిస్తున్నారు. ఏదేమైనా పదవ తరగతి పరీక్షలు జరిగి ఫలితాలు వచ్చిన తరువాతనే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించాల్సి ఉండగా ఇప్పటినుంచే ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలు ఈవిధంగా తల్లిదండ్రులకు చుక్కలుచూపించడం సరికాదని కొంతమంది తల్లిదండ్రులు చెబుతున్నారు. కాగా, పదవ తరగతి చదువుతున్న విద్యాసంస్థలు విద్యార్థుల డేటా ఇవ్వడాన్నికూడా పిల్లల తల్లిదండ్రులు ఆయా విద్యాసంస్థలపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**– సీటు రిజర్వు చేసుకోండి.. రాయితీ పొందండి..:**

ఇంటర్ మొదటి సంవత్సరానికి ఇప్పుడే సీటు రిజర్వేషన్ చేసుకుంటే రాయితీలు ఇస్తామని ప్రైవేటు విద్యాసంస్థలు బహిరంగంగా ప్రకటిస్తున్నాయి. అప్పటికప్పుడు అయితే ఫీజు మొత్తం చెల్లించాల్సి ఉంటుందని, ఇప్పుడు అడ్మిషన్ చేసుకుంటే 20నుంచి 40శాతం లోపు రాయితీ ఇవ్వగలమని, ఆయా విద్యాసంస్థల ప్రతినిధులు నమ్మబలికిస్తున్నారు. ఈ విధానాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నట్లు తెలిసింది. ఒకపక్క పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు ప్రిపేర్ అవుతున్న సందర్భంలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల పేరిట విద్యార్థుల మనసు డైవర్ట్ చేసే పని మొదలు పెట్టారని మరికొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– వీరు అనుమతి ఎలా ఇస్తున్నారు..:**

పదవ తరగతి చదువుతున్న విద్యాసంస్థలు కార్పోరేట్ విద్యాసంస్థలకు చెందిన వారికి విద్యార్థుల డేటా ఇవ్వడంపట్ల, అదేవిధంగా జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో కొన్ని కార్పోరేట్ సంస్థలకు చెందిన శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థల ప్రతినిధులు గంటల తరబడి విద్యార్థులను క్లాస్‌రూంలలో కూర్చోబెట్టి వారి మైండ్ డైవర్ట్ చేయడంపట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు పరీక్షలపట్ల మెళకువలు నేర్పించాల్సిన సమయంలో కార్పోరేట్ విద్యాసంస్థల వారికి విద్యార్థుల డేటాతోపాటు అనుమతులు ఇవ్వడం... క్లాస్‌రూంలలో విద్యార్థులను డైవర్ట్ చేయడం ఎంతవరకు సబబు అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

పక్షులతో పాటు, ప్రజలకు ప్రమా దకరంగా మా రిన చైనా మాంజాను ఎవరైనా విక్ర యించిన, విని యోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## ట్రైనింగ్స్ బయలుదేరిన భద్రాద్రి జిల్లా యువత



**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**

జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో జిల్లాలో యువతీ, యువకులకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రెడింగ్టన్ ఫౌండేషన్ సహకారంతో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, 100 శాతం ప్లేస్మెంట్ సపోర్ట్ ప్రోగ్రాం కు 26 మంది యువతి యువకులు ఎంపికయ్యారు. వారు సోమవారం కలెక్టరేట్ నుండి వారికోసం ప్రత్యేకంగా బస్ ఏర్పాటు చేసి హైదరాబాద్ ట్రైనింగ్స్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన యువతి యువకులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతూ ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న రంగం లాజిస్టిక్స్, ఎక్స్‌పోర్ట్, ఇంపోర్ట్ రంగమని, ఈ రంగంలో 100 శాతం ప్లేసెమెంట్ సపోర్ట్ ఉన్నందున ప్రతిఒక్కరు ట్రైనింగ్ తీసుకోని ఉద్యోగం పొందాలని, మీ కుటుంబ సభ్యులు గర్వ పడేలా, జిల్లాకు ఆదర్శవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## గడువులోపు పనులను పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

చేయాలని, క్యూ లైన్స్ షెడ్ నిర్మాణాలు, సివిల్ వర్క్స్ నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత గుత్తేదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హాస్టల్లో అరాచకం.!

**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

డిగ్రీ విద్యార్థిని పై విచక్షణ రహితంగా హాస్టల్ వార్డెన్ చేయి చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రంలోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో చోటుచేసుకుంది.. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కాగా విద్యార్థి సంఘాల నాయకులు హాస్టల్ వార్డెన్ ను ప్రశ్నించగా విద్యార్థిని తల్లిదండ్రుల ఆదేశాల మేరకే చేయి చేసుకున్నానని విద్యార్థులపై కక్ష నాకెందుకు ఉంటుందని తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు విద్యార్థిని తల్లిదండ్రులతో , హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి పూర్తి వివరాలు ఉన్నతాధికారులకు అందజేశారు.

## సరిపడా యూరియా నిల్వలు లభ్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి యూరియా పంపిణీ ప్రారంభం**

**యూరియా లభ్యతపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, డిసెంబర్ 29, ప్రభాత వార్త:**

ఖమ్మం జిల్లాలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి!!సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజులకు సంబంధించి 13 వేల 642 మెట్రిక్ టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు అవసరం ఉండగా, మనకు ఇప్పటి వరకు 9 వేల 407 మెట్రిక్ టన్నుల స్టాక్ వచ్చిందని, జిల్లాలో మరో 5 వేల 100 మెట్రిక్ టన్నుల స్టాక్ రిజర్వ్ ఉందని కలెక్టర్ తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి కొరత లేదని తెలిపారు. ఖమ్మం జిల్లాలో యూరియా బుకింగ్ యాప్!!వచ్చే వరకు ఆఫ్ లైన్ పద్ధతిలో రైతు పట్టాదారు పాస్ పుస్తకం పరిశీలించి!! యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సాగు చేసే పంట స్వభావం అనుగుణంగా యూరియా సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం ద్వారా యూరియా అందిస్తున్నామని రైతులు ఆందోళన చెందకుండా అవసరమైన మేర యూరియా కొనుగోలు చేసి తీసుకుని వెళ్లాలని, అధికంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాంబో ప్లాంటేషన్ ను సందర్శించిన ఎఫ్డిఓ కోటేశ్వరరావు

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



తెలంగాణ అటవీశాఖ చంద్రుగొండ రేంజ్లోని అన్నపురెడ్డిపల్లి వెదురు ప్లాంటేషన్, అటవీప్రాంతాన్ని అటవీ శాఖ ఉన్నతాధికారి(ఎఫ్డిఓ) ఉట్టరకవటం కోటేశ్వరరావు సోమవారం సందర్శించారు. వన సంరక్షణ సమితి సమక్షంలో జరుగుతున్న బాంబో ప్లాంటేషన్లోని బాంబో ప్లాంట్స్ కటింగ్ పనులను పరిశీలించారు. బ్యాంబో కటింగ్ పనులకు కావలసిన కూలీలను పెంచాలని. వెదురు కర్రల నిల్వకు అవసరమయ్యే అనువైన స్థలం ఎంపిక కోసం సిబ్బందితో చర్చించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించి. పలు సూచనలు చేశారు. అటవీశాఖ అధికారి సందర్శనలో అధికారులు ఎఫ్ఆర్ఓ చాట్ల ఎల్లయ్య, ఎఫ్ఎస్ఓ అమరేంద్ర సింగ్, ఎఫ్బిఓలు తాటి ఆదినారాయణ, నరసింహారావు, వన సంరక్షణ సమితి అన్నపురెడ్డిపల్లి చైర్మన్ చెదురుపల్లి రాములు, విఎస్ఎస్ సభ్యుడు వడ్డెపల్లి బాబు, బేస్ క్యాంప్ సిబ్బంది పోకల మురళీకృష్ణ, చెదురుపల్లి సుధాకర్ తదితరులు ఉన్నారు.

# కుర్చపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..

**రఘునాథపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త**

కుర్చపల్లి గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ బైకానీ రాజు అన్నారు. సోమవారం మండలంలోని కుర్చపల్లి గ్రామంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించగా అధికారికంగా కొలువుదీరి, ప్రమాణ స్వీకారం చేసి తమ బాధ్యతను చేపట్టారు. ఈ సందర్భంగా కుర్చపల్లి సర్పంచ్ బైకానీ రాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణతో



ముందుకు సాగుతామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదల, రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సమర్థవంతంగా అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో కోతులు, వీధి కుక్కల బెడద వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ మిన్నూర్ దేవేందర్‌రెడ్డి, కార్యదర్శి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోలెపాక



**తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

టీయుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనగామ జిల్లా తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామానికి చెందిన కోలెపాక వెంకట్ నియమితులయ్యారు. నియామక పత్రాన్ని ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లంనారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్ అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం యువజన విభాగం జనగామ జిల్లా అధ్యక్షులు గిరిమల్లె రాజు హర్షం వ్యక్తం చేయడంతో పాటు, సీనియర్ జర్నలిస్టు పార్నాంది వెంకటస్వామి, మాజీ కౌన్సిలర్ మల్లిగారిరాజు, టిఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకులు కందుకూరి ప్రభాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు బొట్ల రమేష్, పులి శేఖర్, బోట్ల వెంకటేష్, సల్ల రణదీకర్ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిమల్లె రాజు మాట్లాడుతూ జిల్లాలోని తరిగొప్పుల మండలం సోలిపురం మారుమూల గ్రామానికి చెందిన కోలెపాక వెంకట్ కుత్బుల్లా ఎ ్రా ం నియోజక వం ్గ ం తెలంగాణ జర్నలిస్టుల ఫోరం కన్వీనర్‌గా 2009నుండి 2014వరకు, 2014 నుండి 2023 వరకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా సేవలు అందించడంతో పాటు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఈ అవకాశం దళితబిడ్డకు దక్కడం హర్షణీయమన్నారు.

## పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం



**చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని బొడామాణిక్యం తండా గ్రామ నూతన సర్పంచు భూక్య ఉమా మోహన్ నాయక్ అన్నారు. గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పాలకవర్గం సహకారంతో తీర్మానాలనుఆమోదించారు సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు పాడైన విద్యుత్ మోటార్ల మరమ్మత్తు నెలకొన్న పారిశుద్ధ పనులు పెండింగ్లో ఉన్న ఆటో ట్రాలీ త్రాగునీరు సమస్యలను త్వరలోనే త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సునీత వీరన్న నాయక్ ,వార్డు సభ్యులు బోడ లలిత, అమ్మి రవీందర్ ,బోడమంగ, రాజు, ఏకాంబరం, పంచాయతీ కార్యదర్శి రంజిత్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన ఓ కౌలు రైతు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముక్కిడే రాజు (48) అనే రైతు అప్పుల బాధతో మానసికంగా కలత చెంది తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనకున్న భూమితో పాటు ఐదు ఎకరాల భూమిని కౌలు తీసుకొని పంట సాగు చేశాడన్నారు. దిగుబడి రాకపోవడంతో మానసికంగా కలత చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రావుల రణధీర్ రెడ్డి తెలిపారు.


## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకుంటే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి షుగర్ రక్తపాత రక్త పూత పరీక్షలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందే విధంగా చేస్తామన్నారు. సిబ్బంది గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. సర్కార్ దావకానాలో ప్రసవాలు అయితే రవాణా సౌకర్యం, వైద్యం, మందులు, పారితోషకం అందే విధంగా చేస్తామన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, భరత్, పీహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ సాంబయ్య, స్టాఫ్ నర్స్ సబిత, జ్యోతి, సూపర్వైజర్లు సంధ్యారాణి, ఏఎన్ఎం కోమల, ప్రభావతి, సుశీల, రజిత, సరిత, హెల్త్ అసిస్టెంట్ రెహమాన్, ఆశా కార్యకర్తలు సరళ, రాధిక, రజిత, నిర్మల, జయశ్రీ, శ్రీదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**దుగ్గొండి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు గీత కార్మిక కార్మికునికి తీవ్ర గాయాలు పాలైన సంఘటన మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కామగాని నవీన్ అనే గీతా కార్మికుడు రోజువారీగా ఉదయం లేచి తాటి చెట్టు ఎక్కడానికి తాటి వనంకు వెళ్లి చెట్టు ఎక్కి గెలగిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి పడడంతో కుడికాలు విరిగిందన్నారు. తీవ్రంగా గాయాల పాలయ్యాడన్నారు. చుట్టుపక్కల వారు గమనించి వెంటనే ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. గీత కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు లక్ష్మణ్, శరత్, విద్యాసాగర్ కోరారు.

# నేరాలు-దారుణాలు

## సర్పంచ్ ఫోరం పూర్తి కమిటీ



**బచ్చన్నపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడుగా ఎండి.ఫిరోజ్, మహిళా గౌరవ అధ్యక్షురాలుగా కోడూరి స్వర్ణలత శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆరె రవికుమార్, సెక్రటరీగా పాకాల నాగలక్ష్మీ, కోశాధికారిగా ఎండి.ఆజామ్, సోషల్ మీడియా ప్రతినిధిగా మిద్దెల శ్రీధర్‌గౌడ్, గౌరవ సభ్యులుగా నూకల కల్పన, పేరబోయిన కళ్యాణి, జిల్లెల్ల భాస్కర్‌రెడ్డి, బంగారు రవీందర్, ఎర్రోళ్ల విజయ, నీల కవిత, కొంతం చంద్రకళ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మర్కాల యాదిరెడ్డి

**రఘునాథపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి గ్రామ నూతన సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గా గెలిపొందిన బొల్లం ఉమారాణి రాజీవ్ లకు, సోమవారం వారి నివసంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనగామ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,వాలీబాల్ జాతీయ స్థాయి క్రీడాకారుడు మర్కాల యాదిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపిన.అనంతరం వారు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికి సహకరించాలని యువతకు క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. రఘునాథపల్లిలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయానికి ఆర్‌విఎస్ కాంప్లెక్స్ వద్ద నుండి సీసీ రోడ్డు పోసి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అందుకుగాను వాలీబాల్ అసోసియేషన్ నుండి, రఘునాథపల్లి లైన్స్ క్లబ్ నుండి గాని, మా తండ్రి గారైన కీర్తిశేషులు మర్కాల ముకుందా రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ నుండి సహాయ సహకారాలు అందిస్తానని యాదిరెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు అర్థమయ్యే తీరులో బోధించేందుకు కృషిచేయాలి

**బచ్చన్నపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

విద్యార్థులలో గణిత భావనలను సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అదేవిధంగా సామాన్య శాస్త్రం బోధనలో పాఠ్యాంశంలోని కృత్యాల ద్వారా సులభంగా అర్థమయ్యేట్టుగా విద్యార్థులను ఆకర్షించే విధంగా బోధన జరపాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ ఉద్బోధించారు. సోమవారం పాఠశాల సముదాయ సమావేశం బచ్చన్నపేట మండలంలోని జరిగిన సమావేశాల్లో ఉపాధ్యాయుల నుద్దేశించి ప్రసంగించారు. ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థుల్లో కంప్యూటర్ పట్ల అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ చామల



**బచ్చన్నపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త :**

నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఎంపి కీరణ్‌కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బచ్చన్నపేట మండలంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులందరికీ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి చిరుకానుకగా బచ్చన్నపేట మండలంలోని 26 సర్పంచులకు కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నూకలబాల్ రెడ్డి ద్వారా స్వీట్స్ పంపిణీచేశారు. అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఫెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**

**-మహాముత్తారం ఠాణాను వార్షిక తనిఖీ చేసి డీఎస్పీ**

మహాముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ఫెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని కాటారం డీఎస్పీ ఎ.సూర్యనారాయణ తెలిపారు. సోమవారం మహాముత్తారం (అడవిముత్తారం) పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా డీఎస్పీ సూర్యనారాయణ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పోలీస్ సిబ్బంది కిట్‌లను వారియొక్క పని విధానాన్ని తెలుసకున్నారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం కనుక అన్ని సమయాల్లో తగు జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగ నిర్వహణ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో కాటారం సిఐ నాగార్జున రావు, ఎస్సై పి.మహేందర్ కుమార్, ఎస్సై-2 జే.మహేష్, సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారాలు మానుకోవాలి

**-పేరు మారింది కానీ పథకం కాదు**

**-బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్**

మహదేవపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ఉపాధిహామి పథకానికి పేరు మాత్రమే మారిందని పథకంలో ఎలాంటి మార్పులు జరగలేదని బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పేరు మార్పుపై కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, మారింది పేరు మాత్రమేనని ఉపాధి హామీ పథకం కాదని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉపాధి హామీ పని దినాలను 100 నుండి 125 రోజులకు పెంచారాని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు వేతనం 100 నుంచి 150 రూపాయలు మాత్రమే ఇచ్చిందని, బీజేపీ ప్రభుత్వం వచ్చాక దాన్ని రెట్టింపు చేసి సుమారు 300 రూపాయలకు పెంచిదని, ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో ప్రజలలో బీజేపీపై పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో గద్దె నెక్కి, వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, తెలంగాణాలో కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ప్రజలను తప్పుతోవ పట్టించడానికే, పథకం పేరును అడ్డు పెట్టుకొని బీజేపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని, తప్పకుండా రానున్నది తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వమేనని, రానున్న రోజుల్లో ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్తారని అన్నారు.

# పాఠ్యాంశ బోధనలో నూతన బోధన మేలుకువలే కీలకం

**-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్**

మహాముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5 మండలాల తెలుగు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం ప్రధానోపాధ్యాయులు ఏ.సురేందర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఇట్టి సమావేశంలో కాటారం, మహాదేవపూర్, మలహర్‌రావు, పలిమెల, మహాముత్తారం తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొని పాఠ్యాంశ బోధనలోనే నూతన మెలుకువలు, తదితర అంశాలపై అధ్యక్షత వహించిన సురేందర్ మాట్లాడారు. బోధన చర్చలు తెలుగు బోధనలో శ్రవణ భాషణ, పఠనలేఖన సామర్థ్యాలు, సంధి సమాసాలు, అలంకారాలు ప్రాధాన్యం అని అన్నారు. మల్టీమీడియా, పవర్‌పాయింట్, ప్రాజెక్టుల ద్వారా బోధన మెరుగుపరచడానికై స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇందులో ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులని, తెలుసుకోవలసిన అంశాలు అనేకం ఉంటాయని, వీటిపై ఉపాధ్యాయులు వారి వారి నూతన పద్ధతులను ఏ రకంగా వినియోగిస్తున్నారో ఒకరి ద్వారా ఒకరు నేర్చుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. సమావేశాల్లో మోడల్ లెస్సన్‌లు (45 నిమిషాలు), యాక్టివిటీలు చేపట్టడంతో పాటు అనేక పాఠ్యాంశ మెలకువల గురించి చర్చించడం జరిగింది. అనంతరం డిస్టిక్ రిసోర్స్ పర్సన్ సురేష్ మాట్లాడుతూ..ఈ సమావేశాలు 2004 నుంచి కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు ఉపాధ్యాయులు నూతన పద్ధతులు నేర్చుకోవడానికి, పాఠ్యాంశములు పూర్తి చేయడానికి సహాయపడతాయన్నారు. ఇట్టి సమావేశంలో డిఆర్‌పి దారం రాజబాబు, సీనియర్ ఉపాధ్యాయులు శర్మ, జాటోత్ రాంసింగ్, డిఆర్పి రాజు నాయక్, జయశంకర్ సరస్వత సమితి అధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, ఆలోత్ ప్రతాప్, పున్నం, గజ్జి భాస్కర్, ఆలం మల్లేశం, రజిత, కవిత వివిధ మండలాల సీనియర్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణే లక్ష్యంగా పని చేయాలి

**-కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి**

**-కాటారం డీఎస్పీ సూర్యనారాయణ**

**-మహదేవపూర్ ఠాణాలో డీఎస్పీ వార్షిక తనిఖీ**

మహదేవపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నేర నియంత్రణు లక్ష్యంగా పని చేయాలని కాటారం డీఎస్పీ ఎ.సూర్యనారాయణ తెలిపారు. సోమవారం మహదేవపూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను, కేసు ఫైల్స్‌ను తనిఖీ చేశారు. నేర నియంత్రణలో, విచారణ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు, సలహాలు చేశారు. నేరస్థులకు శిక్షలు పడేవిధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. తనిఖీల్లో వారివెంట మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్, ఎస్సై-2 సాయి శశాంక్, సిబ్బంది ఉన్నారు.

## లక్ష్మీదేవర అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న సర్పంచ్ దంపతులు

**-ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం అందజేత**

మహదేవపూర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని కాళేశ్వరం గ్రామంలో లక్ష్మీదేవర అమ్మవారికి కాళేశ్వరం సర్పంచ్ దంపతులు వెన్నపు మోహన్ రెడ్డి-వసంతలు సోమవారం మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ దేవత అయిన లక్ష్మీదేవర అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం రూ.50వేల నగదును విరాళంగా అందజేశారు. ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ దంపతుల సేవా నిరతిని కొనియాడారు. ఆలయ పూజారి ఇనుముల వెంకటేష్ వారికి ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాల్లో ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ముల్కల రాజిరెడ్డి, వెన్నపురెడ్డి లక్ష్మారెడ్డి, కాటారపు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



## రైతు ఆత్మహత్య కుటుంబానికి ఆర్‌డిఎస్‌ఎస్ చేయూత

కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన బొల్లి బాపు అనే కౌలు రైతు ఆగష్టు 18న అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాపు గత 3 సంవత్సరాలుగా ఎకరం 20గుంటలు స్వంత భూమితో సహ మరొక ఎకరం 20 గుంటలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేయగా పెట్టుబడి కోసం 3లక్షల 70వేలు అప్పు చేసినట్లు తెలిపారు. అదే క్రమంలో చీడ పీడల వల్ల పంట నష్టం రాగా దిగుబడి రాక సరియైన ఆదాయం రాకపోడం మూలంగా తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేకపోవడంతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కాగా అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక ఇటీవల పరామర్శించి, వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకొని రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయడంతో అట్టి కుటుంబానికి సొసైటీ ద్వారా రూ.50వేల ఆర్థిక సహాయం చేసి అట్టి డబ్బులతో మేకలను అందించి జీవనోపాధి కల్పించడం జరిగిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా కన్వీనర్ కర్నాటకపు సమ్మయ్య, కో-కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్ తెలిపారు. బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్యలు సమన్వయం చేయగా సర్పంచ్ ఇనుగాల లింగయ్య, గ్రామస్థులు పుట్టపాక వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొర్ర వాల్యా నాయక్ జ్ఞాపకార్థంగా దుప్పట్లు పంపిణీ

మహాముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని బోర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమాన్ నగర్(నాయకపోడు కాలనీ) నిరుపేద ఆదివాసి కుటుంబాలకు ఆంజనేయపల్లి గ్రామానికి చెందిన కొర్ర వాల్యా నాయక్ జ్ఞాపకార్థంగా సోమవారం దుప్పట్లను పంపిణీ చేశారు. బోర్లగూడెం సర్పంచ్ అజ్మీర ధరంసింగ్, పెగడపల్లి సర్పంచ్ కొర్ర వినోద చేతుల మీదుగా రగ్గులు పంపిణీ చేశారు. కొర్ర వాల్యా నాయక్ జ్ఞాపకర్థాంగా వారి కుమారులు కొర్ర సమ్మయ్య నాయక్, కొర్ర గోవింద్ నాయక్, కొర్ర రామ్ చందు నాయక్, కొర్ర ఠాకూర్ నాయక్, వారి మనమడు కొర్ర ఆనంద్ నాయక్ దుప్పట్లను బహుకరించారు. దుప్పట్ల పంపిణీ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కొర్ర జగపతి, బిఆర్ఎస్ నాయకులు బోడ బాలాజీ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాగరి మల్లేష్, యూత్ అధ్యక్షులు పంతకాని రాజు, వార్డు సభ్యులు కోట రాజు, తండా పెద్ద జాటోత్ పర్తి నాయక్, మోడం రాజబాబు, పెగడపల్లి, బోర్లగూడెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా సబ్సిడీ ఎత్తివేసేందుకే స్లాట్ బుకింగ్

## -ప్రభుత్వ కుట్రను తిప్పి కొట్టాలి
## -ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



యూరియా పై సబ్సిడీని ఎత్తివేసి రైతన్నలకు ఆర్థికపైన భారం మోపేందుకే స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ ప్రభుత్వ కుట్లను అన్నదాతలు ఏకమై తిప్పికొట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దార రమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దామ సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందక ఈ ఏడాది అష్ట కష్టాలు పడ్డారని ఇది చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు ఈ ఇబ్బందులు చాలమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మరింత ఇబ్బందులకు గురి చేసే విధంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుక వచ్చారని ఆయన మండిపడ్డారు. ఈ విధానాతో రైతులకు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టా ఉన్న భూములకే యూరియా సరఫరా చేస్తామని షరతులు విధించడం ప్రభుత్వాలకు సరికాదన్నారు. ఈ విధానంతో వ్యవసాయ రంగాన్ని మరింత నిర్వీర్యం చేసే కుట్రలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. అన్నదాతలు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక పెట్టిన పెట్టుబడి రాక పంటల దిగుబడి తగ్గిపోయి యావత్తు రైతాంగం తీవ్ర నష్టాల ఊబిలో కోరికపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ఎరువులు పురుగుల మందులు సకాలంలో అందించకుండా ప్రభుత్వాలు రైతులకు షర్టులు విధిస్తూ స్లాట్ బుకింగ్ విధానం తీసుకురావడం హేమమైన చర్య అన్నారు. రైతాంగ వ్యతిరేక చర్యలకు ప్రభుత్వాలు పాల్పడితే పతనం తప్పదు అన్నారు. ఇప్పటికైనా వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్నదాతలకు యూరియాతోపాటు పురుగుల మందులను అవసరమైనన్ని అందుబాటులో ఉంచి వ్యవసాయ రంగానికి ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కన్నం. వెంకన్న, కుసుంబ బాబూరావు, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ టైర్ దొంగలను పట్టుకున్న పోలీసులు



నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

టిప్పర టైర్ దొంగలను నర్సంపేట పోలీసులు సోమవారం పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే గత నెల నవంబర్ 10 తేదీన లక్నేపల్లి శివారులో గల ఇసుక డంప్ వద్ద గొర్రె. కృష్ణం రాజు అను వ్యక్తి యొక్క టిప్పర్ ను నిలిపి ఉంచగా, అర్థరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అట్టి టిప్పర్ యొక్క 4 టైర్ల ను దొంగిలించారు. బాధితుడు నర్సంపేట స్టేషన్ ఆశ్రయించగా దర్యాప్తు చేశారు. ఆదివారం సాయంత్రం మహేశ్వరం గ్రామం గురిజాల క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనికి చేస్తుండగా ఒక బొలెరో వాహనం లో 4 టైర్ లను గూడూరు నుండి వరంగల్ కి తరలిస్తూ పోలీస్ వారికి పట్టుబడ్డారు. నిందితులను సోడా రాజశేఖర్, మారబోయిన వీరన్న,మిట్టపల్లి వీరన్న, బుడిగబోయిన ఉదయ్ నిందితుల వద్ద నుండి ఒక బొలెరో వాహనం, 4 టైర్లు, 1 బండి స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.

# పిచ్చి మొక్కల తొలగింపుతో రహదారులకు సోయగం

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపుతో రహదారుల సోయగం కనిపిస్తుందని నాగరాజు పల్లె సర్పంచ్ ఎరుకల లత పేర్కొన్నారు. మండలంలోని నాగరాజు పల్లె శివారు వల్లే నర్సయ్య పల్లెకు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి పిచ్చి మొక్కలు ఉండడంతో పాదాచారులతో పాటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఈ సమస్యను గమనించిన స్థానిక సర్పంచ్ ఎరుకల లత సోమవారం రహదారుల కు ఇరువైపు లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న గుంతలను సైతం పూడ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ సర్పంచిని సన్మానించిన మేరు సంఘం



నెక్కొండ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్ 842ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందిన సందర్భంగా వారికి నెక్కొండ మండల మేరు సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల మేరు సంఘ అధ్యక్షులు కీర్తి వెంకటేశ్వర్లు, కార్యదర్శి కొత్తకొండ గణేష్, మేరు సంఘ సభ్యులు పెండ్యాల అరుణ, కీర్తి పద్మ, కీర్తి మాధురి, గట్ల వెంకటేశ్వర్లు, సంగ సారయ్య, గూడూరు సాంబమూర్తి, సంగ లక్ష్మణ్, పెండ్యాల సత్యం, రామగిరి లక్ష్మయ్య, పెండ్యాల బ్రహ్మానందం, పెండ్యాల పెరుమాండ్లు, పెండ్యాల సదానందం, కీర్తి నిత్యానందం, గట్ల రమేష్, సంగ వెంకటేశ్వర్తు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పలువురి సస్పెన్షన్

చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని 16 చింతల తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు కాంగ్రెనాయకులను సస్పెండ్ చేయడం జరిగిందని గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రమేష్ తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నేపథ్యంలో నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ సూచనతో సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. సస్పెండ్ అయినవారిలో బాణోత్ సుక్య, గుగులోత్ నంద, గుగులోత్ శ్రీను, బాణోత్ హరిలాల్, లు ఉన్నార న్నా రు. పార్టీతో వీరికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాణోత్ విక్రమ్, నాయకులు ధన్సింగ్, శంకర్, కిషన్, శ్రీను, హనుమ, కెశీయా రాంజీ, బద్రియా చందు, బాలు, ఈర్యా, నర్సు, సుమన్, శ్రీనివాస్, అవినాష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి నాయకులు



చెన్నారావుపేట, డిసెంబర్ 29,ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలం అమీనాబాద్ సొసైటీ పరిధిలో ఎల్లయ్యగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల అధ్యక్షులు మంద నరేష్ ఆధ్వర్యంలో పరిశీలించి రైతులకు తూకంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని రైతులకు సకాలంలో డబ్బులు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు మంద నరేష్, మండల ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, సహాయ కార్యదర్శి కోర్రె శివ, ఇల్లందుల రాజుకుమార్, జరుపుల విజయ్, జక్కా చిన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రెడీమిక్స్ కర్మాగారాన్ని తొలగించాలని కలెక్టర్‌కు వినతి

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం సమీపంలో ఉన్నటువంటి రెడీ మిక్స్ సిమెంటు కర్మగారాన్ని వెంటనే తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సత్య శారదకు సోమవారం గ్రీవెన్స్ సెల్ ద్వారా వినతి పత్రాన్ని అందజేసినట్లు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని జనావాసాల మధ్య తోపాటు సీతారామచంద్రస్వామి ఆలయం సమీపంలో మరోపక్క కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం కు కూతవేటిలో ఈ రెడీమిక్స్ సిమెంట్ కర్మాగారం ఉండడం చేత అందులో నుండి వచ్చే దుమ్ముతో పాటు వ్యర్థ పదార్థాలతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యం పాలవడమే కాక జనావాసాలకు సైతం ఇబ్బంది కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు సైతం ఈ దుమ్ము దూళితో తీవ్ర ఇబ్బందులు ఎదురైనప్పటికీ పట్టించుకునే నాధుడు కరువైయ్యాడని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతం నుండి వెంటనే రెడీమిక్స్ సిమెంట్ కార్మాగారాన్ని తొలగించి అటు విద్యార్థుల ప్రాణాలు ఇటు స్థానికుల ప్రాణాలను అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆదర్శ నగర్ కాలనీవాసుల ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మృతురాలి కుటుంబానికి మండల కేంద్రం చెన్నారావుపేటలోని ఆదర్శనగర్ కాలనీవాసులు అండగాలించారు ఇటీవల కాలనీలో పిట్టల కట్టమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ వంతు సహాయంగా వారి కుటుంబ సభ్యులకు రూపాయలు 15116 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# మద్ది మేడారం జాతరలో అభివృద్ధి పనులు



నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మండలంలోని నాగరాజుపల్లె శివారు మద్ది మేడారం జాతరలో అభివృద్ధి పనులను స్థానిక సర్పంచ్ ఎరుకల లత సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతరకు అవసరమయ్యే సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన జాతరలోని విద్యుత్ స్తంభాలను వాటికి సంబంధించిన వైర్లను విద్యుత్ సిబ్బంది ద్వారా ఈరోజు ప్రారంభించి ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. జాతరలోని భక్తుల సౌకర్యార్థం వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గుత్తేదార్ రమేష్ పంచాయతీ కార్యదర్శి విష్ణు వార్డు సభ్యులు. జాతర పూజారి దురిశెట్టి నాగరాజు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దన్న జిల్లా కలెక్టర్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో రైతులకు భరోసా కల్పించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా ఎరువుల పంపిణీ జరిగేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని సహకార సంఘాలలో యూరియా సహా ఇతర ఎరువులు అందుబాటులో ఉంచామని, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు అందేవిధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్ లో జిల్లాలో 17000 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరం ఉండగా, 972 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఇందులో అక్టోబర్ 01వ తేదీ నుండి ఇప్పటివరకు 9945 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. మరో 2381 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. యురియాతో పాటు కాంప్లెక్స్ ఎరువు 3213 మెట్రిక్ టన్నులు, డీ.ఏ.పీ 864 మెట్రిక్ టన్నులు, ఎం.ఓ.పీ 404 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఎరువుల పంపిణీ కేంద్రాలలో ప్రతీ చోట కౌంటర్లను నెలకొల్పి రైతులు వచ్చిన వెంటనే వారికి ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత తలెత్తకుండా ముందస్తుగానే జిల్లా అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు తెప్పిస్తున్నామని అన్నారు. కోరిన వెంటనే ప్రభుత్వం రైతుల అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో యూరియా నిల్వలను జిల్లాకు కేటాయిస్తోందన్నారు. యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతోందని, పంపిణీ లో లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పంట సాగు చేసే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా వారి అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా,శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని కలెక్టర్ రైతులను కోరారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం, దారి మళ్లించడం వంటి అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, యూరియా పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపైనా చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# పర్యాటకశాఖ గోడ పత్రిక ఆవిష్కరణ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



పర్యాటక శాఖ 100 ప్రదేశాలను వీకెండ్ డెస్టినేషన్ గా చెయ్యడానికి ఔత్సాహికుల నుండి పర్యాటక ప్రాంతాలను పర్యాటక శాఖ వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యడానికి ఈ పోటీని నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా రూపొందించిన పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో విడుదల చేశారు. వీకెండ్ డెస్టినేషన్ గా ములుగు జిల్లా రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్ ను సందర్శించాల్సిందే.కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన,యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్ళు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగారం, తాడ్వాయి అభయారణ్యాలు, పాండవుల గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను`వీకెండ్ డెస్టినేషన్లుఖిగా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం.వీకెండ్ ట్రిప్ ప్లాన్స్..వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది.ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది.ఈ ఖిహైపర్ లోకల్ టూరిస్టుఖిలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50250 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణఖి పోటీలకు ఆహ్వానం.రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా ఖి100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణఖి పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జన వరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తది తర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అంద జేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు.ఈ పోస్టర్ ను విడుదల కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ, డి పి ఆర్ ఓ రఫిక్ , టూరిజం ఇన్ఫర్మేషన్ ఎస్ స్టంట్ కుసుమ సూర్య కిరణ్ పాల్గొన్నారు.

# ప్రజావాణిఖి దరఖాస్తులను పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 59 దరఖాస్తులు వచ్చాయి.భూ సమస్యలు 12, గృహ నిర్మాణ శాఖకు 08, పెన్షన్ 09, ఉపాధి కల్పనకు 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 25 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

# నిరంతర విద్యుత్ సరఫరా సర్వం సిద్ధం

**ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి.వరుణ్ రెడ్డి, ఐఏఎస్.**

**జనవరి 10 వరకు కొత్త 33/11 కెవి నార్లాపూర్ సబ్ స్టేషన్ ఛార్జ్ చేయాలని ఆదేశాలు.**

**మేడారం పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసే స్థలాల పరిశీలన.**

**మేడారం గద్దెల వద్ద ఏర్పాటు చేసిన 4 పోల్‌ల స్ట్రక్చర్ పనుల పరిశీలన.**

**జాతర విద్యుత్ సరఫరా పై పలు సూచనలు చేసిన ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతరకు విద్యుత్ సరఫరా పనులను జనవరి 5 వరకు పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు . మేడారం లో జరుగుతన్న విద్యుత్ పనులను సోమవారం పర్యవేక్షించారు . ముందుగా జాతర కొరకు కొత్తగా నిర్మిస్తున్న33/11 కెవి నార్లాపూర్ సబ్ స్టేషన్ ను సందర్శించి జనవరి 10 వరకు ఛార్జ్ చేయాలని అధికారులకు సూచించారు . ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా కొరకు మేడారం టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన 4 పోల్ ల స్ట్రక్చర్ పనులను పరిశీలించారు. కాలానుగుణంగా నిర్దేశించుకున్న పనులన్ని పూర్తి చేయాలని సూచించారు. మేడారం పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసే వెంగళాపూర్, చింతల్ క్రాస్ రోడ్ , నార్లాపూర్ స్థలాలను పరిశీలించి తగు సూచనలు చేసారు. అలాగే స్తూపం జంక్షన్ , హరిత జంక్షన్, ఆర్టీసీ జంక్షన్, కన్నెపల్లి రోడ్, కన్నెపల్లి దేవాలయం పరిసర ప్రాంతాలు క్షుణంగా పరిశీలన చేసి, ఎక్కడ అంతరాయం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు.అనంతరం పస్రా సెక్షన్ ఆఫీస్ లో కొత్తగా నిర్మిస్తున్న కంట్రోల్ రూం , డ్యూటీ రూమ్ నిర్మాణం పనులను నేరుగా పర్యవేక్షించారు . అలాగే గట్టమ్మ ఆలయం వద్ద కొత్తగా నిర్మిస్తున్న 33/ 11 కెవి సబ్ స్టేషన్ కూడా జాతర వరకు అందుబాటులోకి రావాలని అన్నారు . వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ముందుగానే అన్ని పనులు పూర్తి చేయాలని, జాతరను విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్య క్రమంలో చీఫ్ ఇంజనీర్ కె . రాజు చౌహన్, ములుగు ఎస్ఈ ఆనందం , డి .ఈ ములుగు పి . నాగేశ్వర రావు , డి .ఈ సదానందం, అనిల్ కుమార్ , ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ , ఏడీఈ లు : రాజేష్ , వేణుగోపాల్ , సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాదిగజాతి ప్రపంచ దినోత్సవం.

**మంగపేట డిసెంబర్29, ప్రభాతవార్త.**

మంగపేట మండలం పోదుమూరు రెవెన్యూ గ్రామంలో ప్రపంచ మాదిగల దినోత్సవం సందర్భంగా గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ భారత దేశంలో అత్యధిక జనాభా 22కోట్ల మంది కలిగిన ఏకైక జాతి మాదిగ జాతి మాదిగలు అందరం వైక్యతతో కలసి ఉండాలి ఏ, బి,సి, డి,రిజర్వేషన్ మాదిగలకు అమలు చేయించిన పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ మూడు తరాలుగా పోరాటం చేయడం వలనే ఏబీసీడీ రిజర్వేషన్ అమలైనది ఎమ్మార్పిఎస్ పోరాట ఉద్యమం తోనే మాదిగలకు న్యాయం జరిగింది కానీ కొంత మాదిగలకు అన్యాయం జరుగుతుంది క్యాస్ట్ సర్టిఫికెట్ లో రిజర్వేషన్ ప్రకారం మాదిగ బి కేటగిరి రావడం లేదు క్యాస్ట్ సర్టిఫికెట్లు బి అని రావాలి అలా వచ్చినపుడు మా మాదిగ జాతి యువతి యువతకు రిజర్వేషన్ పరంగా జాబ్స్ పరంగా వివిధ జాబ్స్ లకు కానీ మాదిగలు అభివృద్ధి చెడుతాం వెంట్టనే ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్ గారు ఎస్సి క్యాస్ట్ సర్టిఫికెట్లో మాదిగ బి అని ముద్రించాలి ఇట్టి కార్యక్రమం లో మాదిగ జాతి ప్రజల వెంపెల్లి లాలయ్య మాదిగ వెంపెల్లి చందర్ రావు మాదిగ లంజపెల్లి ముత్యాలు మాదిగ గుగ్గిళ్ల సురేష్ మాదిగ లంజపెల్లి చిన్న శ్రీను మాదిగ నర్సింహారావు మాదిగ శ్యాములు మాదిగ తరుణ్ మాదిగ సిద్దు మాదిగ లంజపెల్లి మదనమ్మ మాదిగ కిసరి సుమంత్ మాదిగ పాలుగోన్నారు

# షెడ్యూల్ ప్రాంత కేసుల విచారణలో రాజ్యంగ స్ఫూర్తికి, చట్టాలకు అనుగుణంగా న్యాయ వ్యవస్థ వ్యవహరించాలి..?

ఆదివాసి సేన తెలంగాణ రాష్ట్ర కమిటీ

**ములుగుజిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**

ఆదివాసీలను అటవీకులు అని న్యాయ వ్యవస్థ వ్యాఖ్యనించడం చూస్తే ఈ దేశంలో ఆదివాసీలకు న్యాయం అనేది అందని ద్రాక్షే అని ఆదివాసీ సేన రాష్ట్ర కార్యదర్శి మడివి సాయి బాబా ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ కోర్టులో సోమవారం ఏజెన్సీ ప్రాంతంలో ఎల్ టి అర్ భూ బదలాయింపు నిరోధక చట్టం, నిబంధనలను ఉల్లంఘించి గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు అనే అంశం పై జరిగిన కేసు వాదనలు జరిగాయి అన్నారు. ఈ సందర్భంగా, న్యాయ మూర్తి చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమైనవి, అభ్యంతరకరమైనవిగా ఆదివాసీ సేన, తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండినలో పేర్కొంది..ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు నాగరికత నేర్పించడానికి అప్పటి ప్రభుత్వాలు మైదాన ప్రాంత గిరిజనేతరులను ఏజెన్సీ ప్రాంతానికి సెటిల్ చేయించాయని నాయమూర్తి వాఖ్యానించినట్లు ప్రకటనలో మడవి సాయిబాబా తెలిపారు .అది తెలియని ప్రస్తుత తరం ఆదివాసులు షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరుల నివాసా లను వ్యతిరేకిస్తున్నారని చేసిన వ్యాఖ్యలను మడి సాయిబాబా తీవ్రంగా ఖండించి నట్లు ప్రకటనలో తెలిపారు.. న్యాయమూర్తి ఓపెన్ కోర్టులో లైవ్ స్ట్రీమింగ్ ఆఫ్ చేసి మరీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు. రాష్ట్ర న్యాయస్థానంలో



న్యాయమూర్తి హోదాలో ఉండి, న్యాయం , చట్టాలు అనేవి కూడ ఆదివాసీ సంస్క ృతిలోని గ్రామ కట్టుబాట్లు, పాలన నుంచే పుట్టాయనే విషయాన్ని విస్మరించారన్నారు, నాగరికతనూ నేర్పిన ఆదివాసులనే.. అనాగరికలుగా వ్యక్త పరచడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని అన్నారు. రాజ్యాంగం ద్వారా ఆదివాసీలకు కల్పించిన ప్రత్యేక హక్కులు, రక్షణలు, షెడ్యూల్ ప్రాంత చట్టాలు కాపాడాల్సి న బాధ్యత న్యాయవ్యవస్థపై ఉందని అయన గుర్తు చేసారు. అలాంటి స్థానంలో ఉండి ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను అపహాస్యం చేసేలాగా వ్యాఖ్యలు చేయడం ఆదివాసీలకు న్యాయ వ్యవస్థ పై విశ్వాసం కోల్పోయేలా ఉండడం బాధాకరం అన్నారు. నేడు గిరిజనేతరుల వలసలతో ఆదివాసుల పైన హత్యలు, ఆత్యాచారాలు, దోపిడీ, దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదో షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనేతరులు చర స్థిరాస్తులు కలిగి ఉండడం నిషేధం అని రాజ్యాంగమే చెప్తోందని అన్నారు. షెడ్యూల్ ప్రాంత కేసుల కోసం రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం లో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని ఆదివాసి సంఘాలు, ప్రజాస్వామిక వాదులు ఎన్నిసార్లు ప్రభుత్వాలను కోరుతున్నా.. నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. న్యాయవ్యవస్థ సాక్షిగా ఆదివాసీల అస్తిత్వాన్ని నిర్వీర్యం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తే, న్యాయం కూడా అందని ద్రాక్ష లాగానే మిగిలాయి అని ఆవేదన వ్యక్తం చేసారు. నేడు దేశంలో, రాష్ట్రంలో స్థానికులైన ఆదివాసులే పరాయివాళ్ళలాగా తయారు చేసే వ్యవస్థకూ పాలక ప్రభుత్వాలు పునాదులు వేస్తే, వారికీ న్యాయవ్యవస్థ వంతు పాడుతూ ఉండడం అత్యంత దురదృష్ట కరం అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులపై తక్షణమే సమీక్ష జరిపి, ఆదివాసీ హక్కులను కాపాడేలా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా న్యాయవ్యవస్థ వ్యవహరించాలని ఆదివాసీ సేన తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రజా సంఘాలు, ఆదివాసీ శ్రేయోభిలాషులు.. న్యాయమూర్తి చట్ట విరుద్ధ వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## మేడారం జాతర విజయవంతం కోసం ఆదివాసీ సంఘాలతో సమావేశం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**

మేడారం జాతర విజయవంతం కోసం ఐటిడిఏ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మేడారం పూజారులు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని మేడారం జాతర పై ప్రత్యేక చర్చ కొనసాగించారు.మేడారం లో జాతర మొదలు కొని ఫిబ్రవరి నెల వరకు పారిశుధ్యం పై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని చర్చించారు.మేడారం జాతర పవిత్రత పై అధికారులు జాగ్రత వ్యవహరించాలన్నారు.ట్రాఫిక్ పై అధికారులు ముందస్తు ప్రణాళిక ఉండాలన్నారు.ఆదివాసీ సంఘాల నుండి వాలంటరీలకు ప్రత్యేక డ్రెస్ ఇవ్వాలని కోరారు.జాతర షాప్ ల నిర్వహణలో ఆదివాసీ సంఘాలకు చేయుతను అందించేలా అధికారులు వ్యవహరించాలన్నారు. జాతరలో కోళ్ళు,బెల్లం,ఇతర వాటి ధరల విధానంలో ఒక విదానం పాటిస్తే వ్యాపారం బాగా జరిగే అవకాశం ఉందని మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మెన్ లచ్చు పటేల్ దొర అన్నారు.ఆదివాసీ సంఘాలకు లిక్కర్, బెల్లం, కొబ్బరి కేటాయించాలని కోరారు.అందరి ఆదివాసీ సంఘాలు, పూజరుల ఆలోచనలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్తానని ఐ టి డి ఏ



పీవో చిత్రా మిశ్రా సమావేశం లో అన్నారు.జిల్లా లో మన మంత్రి సీతక్క ఉండడం ,జాతరకు ప్రత్యేక నిధులు రావడం మంచి శుభ పరినామం అన్నారు.మేడారం జాతర విజయవంతం చేసి మన మంత్రి సీతక్కకి, మన ప్రభుత్వానికి మంచి పేరు తీసుఖరావలన్నారు.ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ ఏ పీవో వసంతరావు,డీడీ,ఎస్ ఓ రాజ్ కుమార్, పూజారులు సిద్దబోయిన జగ్గారావు,ఆదివాసీ సంఘాలు మడవి సాయి బాబా,గొప్ప వీరయ్య,కోర్స నరసింహ మూర్తి,కొప్పుల రవి,ఉయిక శంకర్,పర్షిక సతీస్, ఈసం సుధాకర్,పూనేం సాయి,సుభద్ర,కొత్త సురేందర్,కబ్బాకుల శ్రావణ్,కాపులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య.

**మంగపేట డిసెంబర్29, ప్రభాతవార్త.**

సోమవారం రోజున మంగపేట మండలం లోని కమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ మహిళ కార్యదర్శి ఇనుగల కవితరాజ్ కుమార్ దంపతుల కుమార్తె రష్మిక కు సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీనాయకులు

ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జడ్పిటిసి ఆక రాధాకృష్ణ. అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య. జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి. జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు. బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ. మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల. మండల ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి. గ్రామ ప్రచార కార్యదర్శి కొల శివ. సీనియర్ నాయకులు బసర్ కానీ నాగార్జున. పడమటింటి శ్రీనివాస్. మహిళా నాయకురాలు గ్రామ ప్రధాన కార్యదర్శి వద్దకొండ భాను.ఎస్.కెపర్వీన. ఊరు అనిత. అల్లాడి వైష్ణవి. న్చచు మమత. అమ్మక్క. తదితరులు పాల్గొన్నరు.






## గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ మేడారంకు నష్టపరిహారం చెల్లించాలి

సిద్ధబోయిన సురేందర్ అధ్యక్షులు




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త** మేడారం గ్రామంలో గిరిజన నిరుద్యోగులు, యువతకు స్వయం ఉపాధి కొరకు గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నం.ములుగు14) ఏర్పాటు చేసుకున్నట్లు సిద్దబోయిన సురేందర్ ప్రకటనలో తెలిపారు. లక్ష చేప పిల్లలను కొనుగోలు చేసి గుండ్లమడుగు (కొంగలమడుగు) చెరువులో పెంచడం జరుగుతుందన్నారు. సమ్మక్క సారలమ్మ మహా జాతర విస్తరణలో భాగంగా గుండ్లమడుగు చెరువు కరకట్టను అధికారులు తెంపడం జరిగిందని తెలిపారు.మా సంఘమునకు ఇరిగేషన్అధికారులు, అటవీ శాఖ అధికారులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే చెరువు కరకట్టను తెంపడం వల్ల చేప పిల్లలు చెరువు నుంచి బయటకు వెళ్లి పోయాయని ఆవేదన వ్యక్తం చేసారు.దీని వల్ల యువతకు ఉపాధికి నష్టం జరిగిందని పీవో ముందు ఆవేదన వెల్లుబుచ్చారు. ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు లేనందున మా మత్స్య సహకార సంఘానికి నష్ట పరిహారం కల్పించాలని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చెరువు కరకట్టకు నూతన నిర్మాణం చేయాలని పీవో ను కోరారని తెలిపారు.

## నర్సాపూర్ రాజేశ్వరరావుపల్లి రోడ్డును పునరుద్ధరించండి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సా పూర్, రాజేశ్వరరావు పల్లి, జూబ్లీనగర్ రోడ్డును మరమ్మత్తు చేసి వెంటనే పునరుద్ధరించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా కమిటీ సభ్యులు బొచ్చు రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఈ రోడ్డు మరమ్మతుకు నోచుకోలేక ప్రజలు పడుతున్న బాధలు వర్ణాతీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలుగా ఉన్న రోడ్డుపై అనేక ప్రమాదాలు సంభవించాయని ఆయన తెలిపారు. రోడ్డుపై ఏర్పడిన దుమ్ము ధూళితో ఎందరో అనారోగ్యం పాలయ్యారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోనే ఓ క్వారీ ఏర్పాటు కావడం ఆ క్వారీ కోసం వచ్చే లారీలు, టిప్పర్ల దుమ్ము ధూళితో రోడ్డుకి ఇరువైపులా పంటలు పండక రైతులు నష్టపోయారని ఈ బాధలు అర్థం చేసుకునే వారు లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ములుగు జిల్లా కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజేశ్వరరావుపల్లి గ్రామానికి అంబులెన్స్ పోలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని రోడ్డును పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ రోడ్డు నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కి 167 అర్జీలు

**ప్రభాతవార్త సుబేదారి:**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో



ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందజేశారు. ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 167 అర్జీలను ప్రజలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి

### వెలమ సంక్షేమ సంఘం డిమాండ్

**డిసెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**




డిసెంబర్ 28 కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వెలుమలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని హనుమకొండ వరంగల్ ఉమ్మడి జిల్లా వెలుమా సంక్షేమ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో వెలమ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక బాధ్యతాగల పదవిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి కొడంగల్ సభలో వ్యక్తిగత కక్షతో అహంకారపూరితముగా వెలమలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు మేము మీ ముందు మా నిరసనను వ్యక్తపరుస్తున్నాం అని అన్నారు. మీ జాతి మొత్తాన్ని తెచ్చుకోండి అనే పద్ధతిలో కక్షతో ఆవేశపూరితముగా వాక్యానించడాన్ని ఖండిస్తున్నాం అని అన్నారు. రేవంత్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో 1. నాటుపల్లి వెంకటేశ్వర్ అధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా. 2. కాకుల మర్రి ప్రవీణ్ రావు కార్యదర్శి, 3. సిద్దూర్ స్వామి రావు, 4. పల్లెపాడు విద్యాసాగర్ రావు, 5. లింగంపల్లి పాపారావు, 6. తక్కలపల్లి అమృత రావు, 7.గుజ్జ గోపాల్ రావు, 8.తక్కలపల్లి బలరాం రావు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

### భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి

**భీమదేవరపల్లి: డిసెంబర్ 29 (ప్రభాతవార్త)**

గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే గ్రామంలో ఉన్న పారిశుద్ధకార్మికుల కృషి అవసరం అని భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమార స్వామి అన్నారు. పరిసరాల పరిశుభ్రత ఉండాలంటే గ్రామానికి పారిశుద్ధ్య కార్మికుల సహాయ సహకారాలతోనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని పారిశుద్ధ కార్మికులకు పిలుపునిస్తూ పురుషులకు శాలువలతో సన్మానం, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య , పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,లలిత ,అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్, విజయ , సంధ్య , గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకం

### జిల్లా శిశు సంక్షేమ అధికారి జె. జయంతి

**డిసెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ప్రోత్సాహకం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది అని జిల్లా శిశు, సంక్షేమ, మహిళ దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణీ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్షి మ్రతో పాటు లక్ష వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని నిర్ణయించినట్లు ఉత్తరువు విడుదల చేశారు. వివాహం చేసుకున్న జంటలో ఒకరు దివ్యాంగులు, మరొకరు సాధారణ వ్యక్తి అయితే కళ్యాణ్ లక్షి మ్ర తో పాటు ప్రత్యేక ప్రోత్సాహం రూపాయలు లక్ష గతంలో ప్రభుత్వం మంజూరు చేసేది, ఇకనుండి వివాహం చేసుకున్న జంటలో ఇద్దరు దివ్యాంగులైన కూడా లేదా ఒకరు దివ్యాంగులు, మరొకరు సకలాంగులైన ప్రభుత్వం ప్రత్యేక వివాహ ప్రోత్సాహం క్రింద రూపాయల లక్ష మంజూరు చేస్తుందని అన్నారు. వివాహం చేసుకున్న జంటలో ఇద్దరు దివ్యాంగులైన ఈ పథకం 19 మే 2025 నుంచి వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం క్రింద లబ్ధి పొందే వధూవరులు ఇద్దరు వారి వారి ధ్రువపత్రాలు పొందు పరచాలి అని అన్నారు. అందులో ప్రభుత్వం జారీ చేసిన దివ్యాంగుల ధ్రువీకరణ పత్రం కచ్చితంగా ఉండాలి అని అన్నారు. వధువు కనీసం 18 సంవత్సరాలు, వరుడికి 21 ఏండ్లు నిండి దంపతులు ఇద్దరు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి అని అన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో తెలంగాణ ఈపాస్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి, మహిళా శిశు దివ్యాంగులు వయవృద్ధుల సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో తెలిపారు.

## బద్దం రంగారెడ్డి దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి ప్రభాత వార్త డిసెంబర్ 29**



గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గార్ల ఆదేశాల మేరకుఈ రోజు రాయపర్తి మండలం, జగన్నాథపల్లి గ్రామంలోగ్రామా మాజీ సర్పంచ్ బద్దం రంగారెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పిచ్చి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసిన.. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.

## ప్రజావాణి కి విశేష స్పందన

**రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 29**

రాయపర్తి గ్రామ సర్పంచ్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలు నేరుగా గ్రామపంచాయతీకి వచ్చి తెలియజేయాలి అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. మీ వీధిలో ఉన్న సమస్యలు అలాగే ఇంకా ఏమైనా పెద్ద ప్రాబ్లమ్స్ ఉన్న మాకు నేరుగా గ్రామ పంచాయతీకి వచ్చి లెటర్ రూపంలో మీ సమస్యలు రాసిస్తే దాన్ని పరిష్కరిస్తానని తెలియజేశారు. ఇంకేమైనా పెద్ద సమస్యలు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్ మల్లయ్య, ఉప సర్పంచ్ మచ్చ రమేష్, వార్డ్ మెంబర్లు, ప్రజలు వారి యొక్క సమస్యలు తెలియజేశారు.

## క్రీడలతోనే సత్ప్రవర్తన ధర్మసాగర్ ఎస్సై దిలీప్

**ధర్మసాగర్ డిసెంబర్ 29 (ప్రభాత వార్త ):**




క్రీడలతోనే సత్ప్రవర్తన సాధ్యమని ధర్మసాగర్ ఎస్సై దిలీప్ అన్నారు. సోమవారం ధర్మసాగర్ వేలేరు బ్లాక్ లెవెల్ మీట్ మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ఆవరణలో మేర యువభారత్ వరంగల్ కేంద్రం ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ధర్మసాగర్ ఎస్ఐ దిలీప్ ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాల శ్రీనివాస్ ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో ప్రయాణించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. పూర్వం తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి పెట్టి మందలించే ప్రయత్నం పిల్లలకు కొంత భయం చెప్పి అవసరమైతే దండించి సన్మార్గంలో పెట్టి పెద్దల పట్ల గౌరవభావంగా మెలిగేందుకు కృషి చేసేవారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు తల్లిదండ్రులు కల్పించకపోవడం వల్ల చిన్నతనం నుండి క్రమశిక్షణ కొరవడి సమాజానికి విఘాతం కలిగించే అసాంఘిక శక్తులుగా తయారవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సత్ప్రవర్తన కలిగిన యువకులుగా తీర్చిదిద్దేందుకు సమన్వయం చేసుకునేవిధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేర యువభారత్ వాలంటీర్ మంద రాజేష్ ఈసంపల్లి రమేష్ జడ్పీహెచ్ఎస్ ధర్మసాగర్ గర్ల్స్ పిడి శ్రీనాథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ భాస్కర్ గణేష్ వేణు గోపాలకృష్ణ బాబురావు మంజుల రవళి యూత్ సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం


**డిసెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



30 12 2025 మంగళవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అబాకస్ జిల్లా స్థాయి పోటీలలో మేధా స్కూల్ పి.ఆశ్రిత ప్రతి

**కాజీపేట్ డిసెంబర్29(ప్రభాతవార్త)**



అబాకస్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో మొత్తం 40 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో కాజీపేటలోని మేధా స్కూల్లో చదువుతున్న పి. ఆశ్రిత ప్రతిభ చూపి ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయం ద్వారా ఆశ్రిత జనవరి నెలలో జరగనున్న రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ,ప్రిన్సిపల్, డైరెక్టర్, డాక్టర్, వి. మధుకర్ రెడ్డి ఆశ్రితను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

వరంగల్ వార్త

# కుష్ఠ వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేయరాదు

**అనుమానిత మచ్చలపై పరీక్షలు అవసరం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్**

వరంగల్ సిటి డిసెంబర్29 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ఆదేశానుసారం కుష్ఠ వ్యాధి పై అవగాహన కల్పించారు. కుష్ఠ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తగిన పరీక్షలు చేసి, చికిత్సలు అందించాలని కుష్ఠ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ అన్నారు. సోమవారం కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పర్యవేక్షించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు కుష్ఠ వ్యాధి నివారణ కు సహకరించాలని కోరారు. వరంగల్ జిల్లాను కుష్ఠ నివారణ జిల్లాగా చేయడానికి ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు గృహ సందర్శన చేయాలని సూచించారు. అనుమానిత మచ్చలు ఉన్న వారిని పరీక్షించి వెంటనే కావలసిన మందులు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం 31 డిసెంబర్ 2025 వరకు నిర్వహిస్తామని తెలిపారు. కుష్ఠ వ్యాధి సాధారణంగా అన్ని వ్యాధులు లెక్కనే వచ్చే వ్యాధి దీనిని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తగిన చికిత్సలు తీసుకుంటే నయమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య కార్యకర్త శైలజ, ఆశా కార్యకర్తలు కమల, స్వరూప పాల్గొన్నారు.

## ఆకతాయిలను అదుపులోకి తీసుకున్న షీ టీం పోలీసులు

వరంగల్ క్రైం డిసెంబర్ 29 ప్రభాతవార్త

హనుమకొండలోనీ పబ్లిక్ గార్డెన్ ఏరియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ఇబ్బందులు పెడుతున్న పది మంది ఆకతాయిలను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. భాధితుల ఫిర్యాదు మేరకు షీ టీం బృందం రెక్కీ నిర్వహించి 10 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని టీమ్ ఇన్స్పెక్టర్ సుజాత తెలిపారు. మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం ఎల్లవేళలా పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో కించపరిచే విధంగా ఎలాంటి పోస్టులు పెట్టినా ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు నాయ్యం జరిగెలాగా చూస్థామని అన్నారు. మహిళలపై ఎలాంటి సంఘటనలు జరిగినా షీ టీమ్ ని సంప్రదించాలని ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలని 8712685257!!!8712685142 8712685270 సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ యాదగిరి షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్ లు పంపిణీ కార్పొరేటర్ గందె కల్పన నవీన్

వరంగల్ సిటి డిసెంబర్29 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 28 డివిజన్ లోని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్ లతో పాటు తమ సొంత ఖర్చులతో మంకీ క్యాపు లను సోమవారం స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ పంపిణి చేసారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలను గుర్తించి చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని బల్దియా స్వెటర్ లు, డివిజన్ పారిశుద్ధ్య కార్మికుల కు మంకీ క్యాపు లను అందజేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్, జవాన్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై పార్టీల వైఖరి ప్రకటించాలి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :

జిల్లా, మండల ప్రాదేశిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లపై పార్టీలు ఎన్నికలకు ముందే తమవైఖరి ప్రకటించాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. ఆర్ట్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లపట్ల కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తమవైఖరి ప్రకటించాలని ఆయా పార్టీల అధ్యక్షులకు లేఖలు విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలకి పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అన్ని పార్టీలు మోసంచేశాయి కాబట్టి గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీలు 4946 అంటే 38.9శాతం గ్రామపంచాయతీలను మాత్రమే గెలవగలిగారని అభిప్రాయం వ్యక్తంచేశారు. పంచాయతీ ఎన్నికలలో పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు కేటాయించలేదు కాబట్టి జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశంలేదు కాబట్టి పార్టీ పరమైన రిజర్వేషన్లు కల్పించడానికి అన్ని పార్టీలు బీసీలకి 237 జెడ్పిటిసి లను 2424ఎంపీటీసీలను బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, బుట్టి శ్యామ్ యాదవ్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## టీజీ ఎడ్‌సెట్-2026 కన్వీనర్‌గా ఆచార్య వెంకట్రామ్‌రెడ్డి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :



2026-27 విద్యా సంవత్సరానికి తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ టీజీ ఎడ్‌సెట్-2026కు కన్వీనర్‌గా వరంగల్, కాకతీయ యూనివర్సిటీ, భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య బి. వెంకట్రామ్‌రెడ్డిని నియమిస్తూ, తెలంగాణా కౌన్సిల్ అఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ఉత్తర్వులు జారి చేశారు. 2025 సంవత్సరానికి కుడా ఆచార్య వెంకట్రామ్ రెడ్డి ఎడ్‌సెట్ కన్వీనర్‌గా వ్యవహరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వెంకట్రామ్ రెడ్డిని అభినందించారు.

## ఇంటర్ కాలేజ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో సోమవారం యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ వరంగల్ జోన్ క్రికెట్ పోటీలు ఘనంగా యూనివర్సిటీ యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో మైదానంలో క్రికెట్ పోటీలను యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.వెంకయ్య ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ఈ పోటీలలో వారి ప్రతిభను కనబరిచి వరంగల్ జోన్ క్రికెట్ టీం కి ఎంపిక వారి యొక్క ప్రతిభను నిరూపించుకోవాలని అలాగే వరంగల్ జోన్ నుంచి కాకతీయ యూనివర్సిటీ టీం కి సెలెక్ట్ కావాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మార్నేని ఉదయభానురావు, డాక్టర్ పి.భాస్కర్, డాక్టర్ ఏటివిటీ ప్రసాద్, డాక్టర్ ఎస్.కుమారస్వామి, మహమ్మద్ మహ్మద్ అఫ్జల్, మట్టెడ కుమార్, మహమ్మద్ అలీ, ఎర్ర సుమన్, డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ జి.శశికాంత్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ (అటానమస్), కళాశాల ట్రైనింగ్ , ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ యూజీ, పీజీ విద్యార్థుల కోసం ఈనెల30,31 తేదీలలో రెండురోజుల పాటు ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో తప్పనిసరిగా పాల్గొని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

## గిరిజన దేవతలను దర్శించుకున్న రాజనాల శ్రీహరి

వరంగల్ సిటి డిసెంబర్29 ప్రభాతవార్త



గిరిజన దేవతలైనటు వంటి మేడారం సమ్మక్క సారలమ్మ లను కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి సోమవారం దర్శించుకున్నారు. తల్లుల మొక్కు తీర్చుకున్న అనంతరం రాజనాల శ్రీహరి అభివృద్ధి పై మాట్లాడారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతి లో మేడారం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. మహా జాతర నిర్వహణ 200 ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గద్దెల శాశ్వత పునర్నిర్మాణం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. మొత్తం 251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధి, ఇందులో గద్దెల విస్తరణకు 101 కోట్లు, 4000 టన్నుల గ్రానైట్ తో గద్దెలకు ప్రాంగణ నిర్మాణం, 750 మంది కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన 7,000 పైగా శిల్పాలు నిర్మాణం చేస్తున్నారు. 930 ఏళ్ల తాళపత్ర గ్రంధాల ఆధారంగా శిల్ప రూపకల్పన జరుగుతోంది. 46 స్తంభాలతో 271 చ. మీ విస్తరణలో ప్రకారం 8 స్తంభాలతో వృత్తాకారం గద్దె నిర్మాణం 40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం బండారి మరి వెదురు వేప ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు 140 రకాల ఆయుర్వేదిక్ మొక్కల తో అధ్బుతంగా నాటుతున్నారు. పూజార్ల సంఘం ఆమోదంతో అన్ని పనులు నాణ్యతలో ఎక్కడ రాజీ లేకుండా స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు సీతక్క, ప్రభుత్వ సలహాదారుడు వేమనందరెడ్డి లు సిఎం రేవంత్ రెడ్డి సహకారం తో మేడారం రూపురేఖలు మారుతున్నాయని శ్రీహరి అన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహాముత్తారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన బైరవేణి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం దశదినకర్మలో కాంగ్రెస్ నాయకులతో మహాముత్తారం సర్పంచ్ కొండగోర్ల బాపు పాల్గొని 25కిలోల బియ్యం బస్తాను అందజేశారు. పరామర్శలో నాయకులు మార్క బాపు, జాడీ బాపు, యూత్ నాయకులు రజాకార్, సుమన్, రాజయ్య, వేణు తదితరులు ఉన్నారు.

# పీఆర్‌సీ అమలులో జాప్యం జరిగితే ఉద్యమ కార్యాచరణ తప్పదు

## -టీఎస్‌యుటీఎఫ్ ర్రాష్ట అధ్యక్షులు చావ రవి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయడంతోపాటు వెంటనే పీఆర్‌సీని అమలు చేయాలని, పీఆర్‌సీ అమలులో జాప్యం జరిగితే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని మాంగళ్య





ఫంక్షన్‌హాల్‌లో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి, జనగామ జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్ ఆధ్వర్యంలో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటీఎఫ్)రాష్ట కమిటీ విస్తృత సమావేశాల్లో భాగంగా రెండవరోజు సోమవారం నిర్వహించిన సభకు రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో చావ రవి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సిని జూలై 1, 2023 నుండి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పిఆర్సిసాధనకొరకు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టినవిధంగా ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖలో కొనసాగుతున్న ట్రైనింగ్‌లు, ఇతర కార్యక్రమాల పేరుతో విద్యాబోధనలకు ఆటంకంగా ఉన్న విధానాలపై సమీక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోనివపలు తీర్మానాలు ప్రవేశ పెట్టడంతోపాటు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా జాతీయ విద్యావిధానంను రద్దుచేయాలని, రాష్ట్రంలో ఎన్ఎస్ఈపీ అమలుచేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నోడిటెన్షన్ విధానం రద్దుచేస్తూ విద్యాహక్కుచట్టంకు సవరణ చేయడాన్ని యుటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సీపీఎస్‌యుపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలన్నారు. పాఠశాలల పర్యవేక్షణ వ్యవస్థ పటిష్టం చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించి బోధనపై దృష్టిపెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలైన పీఆర్‌సీ అమలుచేయాలని, పెండింగ్‌లోని డీఏను వెంటనే విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం, గెస్ట్, అవర్ల బెస్ట్ విధానాలను రద్దుచేసి అందరిని కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్యపథకం సంస్కరించడంతోపాటు ఉద్యోగులందరికి నగదురహిత వైద్యం అందించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో అకాడమిక్ పర్యవేక్షణకు విద్యాసంబంధిత అధికారులను నియమించాలన్నారు. అనంతరం రెండు రోజులపాటు రాష్ట్ర విస్తృత కమిటీ సమావేశాలను జనగామ పట్టణంలో ఘనంగా నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా కమిటీకి రాష్ట్ర కమిటీ పక్షాన అభినందనలు తెలియజేశారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించాల్సిన విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యలపై 25తీర్మానాలను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో




టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.జంగయ్య, చావ దుర్గా భవాని ,కోశాధికారి టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కె. సోమశేఖర్, ఎం రాజశేఖర్ రెడ్డి, డి.సత్యానంద్, జి.నాగమణి, కె. రంజిత్ కుమార్, ఎస్. మల్లారెడ్డి, జి. శ్రీధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె. యాకయ్య, జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.చంద్ర శేఖర్ రావు, మడూరు వెంకటేష్, జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాసరావు, కృష్ణ, మంగు జయప్రకాష్, హేమలత, శ్రీనివాస్, కృష్ణమూర్తి, కందుల శ్రీనివాస్, యాదవ రెడ్డి, కనకయ్య, సుధీర్ రెడ్డి, చైతన్య, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలు చేసిన ఘనత ఎమ్మెల్యే పల్లాకే దక్కుతుంది

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు, అవినీతిచేసిన ఘనత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికే దక్కుతుందని టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. జనగామ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం టీపీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారా యణ, మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, కొమురవెల్లి దేవస్థాన ఉత్సవ కమిటీచైర్మన్‌తోపాటు జిల్లా పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ నిన్నటి రోజున ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు



ఖండించారు. నియోజకవర్గంలో ప్రజాప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధిపథంలో ముందుకు పోతుంటే గత ప్రభుత్వంలో అనేక అక్రమాలు, అవినీతి చేసిన ఘనత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజక వర్గానికి ఏంచేశారో తెలియచేయాలన్నారు. మీ ప్రభుత్వంలో ఒక్కడబుల్ బెడ్‌రూం అయినా పూర్తి చేశారో ప్రజలకు తెలుపాలన్నారు. పల్లాకు దమ్ముంటే రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని, మా బలం ఏమిటో నిరూపిస్తామన్నారు. దొంగ సంతకాలు పెట్టుకుని వివిధ మండలాల్లో సర్పంచ్‌ల ఫోరంల అధ్యక్షులుగా బీఆర్ఎస్ సర్పంచ్‌లను చూపుతున్న తీరును వారు తీవ్రంగా కండించారు. నియోజకవర్గంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతనైతే అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, అనవసరమైన రాద్ధాంతాలు చేస్తే ప్రజలు త్వరలోనే బుద్ధిచెబుతారని హితవుపలికారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు బాలరాజుగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, సర్పంచ్‌లు, జిల్లా పార్టీ నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేకశ్రద్ధ పెట్టాలి

## - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, అదేవిధంగా ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్‌షాలోమ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు ఇచ్చిన దరఖాస్తు లను అదనపు కలెక్టర్లు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులను



ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. సమస్యలను పరిష్కరించే క్రమంలో దరఖాస్తు దారులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం గురుకులాల, వివిధ సొసైటీల రెసిడెన్షియల్ పాఠశాలలో బ్యాక్‌లాగ్, కొత్త అడ్మిషన్‌లకు సంబందించిన



అర్హతపరీక్ష పోస్టర్‌ని అదనపు కలెక్టర్‌లు ఆవిష్కరించారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమానికి 31దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, డీఆర్‌డీఓ, కలెక్టరేట్ ఏఓ, అన్నిశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బొల్లంఅజయ్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



మాజీముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో రఘునాథపల్లి మాజీ జడ్పిటిసి బొల్లం అజయ్ చేరారు. ఈసందర్భంగా బొల్లంఅజయ్‌కి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ వెల్ది గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండిగా మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ ముదిరాజ్‌కు ఘనసన్మానం

**జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పండుగ హరీష్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ , రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సోమవారం తమ తమ నివాసాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీవర్గాల హక్కుల సాధనకు, గ్రామీణ ప్రజాస్వామ్య బలోపేతానికి ఉపసర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పండుగ హరీష్ ముదిరాజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పండుగ బాలు ముదిరాజ్, నీల గట్టయ్య, నీల రాజు, గోర్ల గిరి, ఉత్తెపు సతీష్, రాజేందర్, బాలయ్య, మోడీ, రాందేవ్ యాదవ్, పలువురు బీసీ సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధీకరణ యంత్రం బహుకరణ

**తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని పోతారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో తాగునీటి సమస్యను గుర్తించి మాజీ సర్పంచ్ బొమ్మన కృష్ణమూర్తి జ్ఞాపకార్ధంగా ఆయన కుమారుడు బొమ్మన శ్రీనివాస్ పాఠశాలకు రూ.13వేల విలువగల వాటర్ ఫిల్టర్‌ను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో పోతారం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి బాలయ్య, గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య, ఉప సర్పంచ్ బెజ్జంభవాని రవి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలని డీఆర్‌డీఓ పీడీ, ఏపీడీలకు వినతి

**రఘునాథపల్లి, డిసెంబరు 29 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామ అభివృద్ధికోసం సహకరించాలని జనగామ డీఆర్‌డీఓ పీడీ వసంత ఏపీడీ నూరోద్దీన్‌లకు స్థానిక కాంగ్రెస్ యువజన నాయకులు లోనే శ్రవణ్ కుమార్, మండల ఐకేపీ ఏపీఎం ఎల్లస్వామితో కలిసి విన్నవించారు. గ్రామంలోని మహిళలకోసం మహిళా కమ్యూనిటీ హాల్‌నిర్మాణం, అదేవిధంగా గ్రామపంచాయతీ భవనంకు కృషి చేయాలన్నారు. గ్రామం అభివృద్ధికి డిఆర్డిఓ అధికారులు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట

## -రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్

నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరంగల్ జిల్లా ఇంచార్జ్ హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షామిలి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మనోజ్ కుమార్ పాల్గొన్నారు. వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ అధ్యక్షతన, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఆధ్వర్యంలో సోమవారం నర్సంపేట కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువతకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు కాంగ్రెస్ కు యువజన విభాగం వెన్నముక లాంటిదన్నారు క్రమశిక్షణతో ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తెలుసుకోవాలని అన్నారు. ప్రజలకు దగ్గర అయి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే విదంగా యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నుంచి సర్పంచులుగా ఉప సర్పంచులుగా గెలుపొందిన వారిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడం ఎల్లా గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తప్పేట వెంకటేశ్వర్లు, బ్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి సుమంత్, అక్రమ్, కొర్ర రాహుల్, భూక్య గణేష్, గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, భూక్య జీవన్, అజీమ్ పాషా, పవన్, వంశీ, దినేష్, రాకేష్, అరుణ్, దేవా, అన్వేష్, దయాకర్, కుమార్, యుగేందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అబకస్‌లో బాలాజీ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ పాఠశాల విద్యార్థులు అబకాస్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు బాలాజీ టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ అన్నారు. హన్మకొండలోని బిషప్ బెరట హైస్కూల్లో 28న జరిగిన అబాకస్ జోనల్ లెవెల్స్‌లో నిర్వహించిన అబాకస్ పరీక్ష పోటీలలో సీనియర్ లెవెల్ 2 విభాగంలో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థి బి.యశ్వంత్ 5వ తరగతి మొదటి స్థానం జూనియర్ లెవెల్ 1విభాగంలో విద్యార్థి బి.మన్విత్రావ్( 4 వ తరగతి ) రెండవ స్థానం జూనియర్ లెవెల్ విభాగంలో బాలాజీ



ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థి కే. లిఖితశ్రీ రెండవ తరగతి మొదటి స్థానం విజువలైజేషన్ విభాగంలో కే సాకేత్ చౌహన్ నాలుగవ తరగతి మొదటి స్థానం, స్టార్ జూనియర్ లెవెల్ 3 విభాగంలో అక్షర ధా స్కూల్ విద్యార్థి ఎస్.కౌశిక్ రెడ్డి రెండవ తరగతి రెండవ స్థానం సాధించి సర్టిఫికెట్స్ షీల్డ్‌లు పొందారు. ఈ సందర్భంగా అబాకస్‌లో విద్యార్థులు ప్రతిభ కనపరిచి స్టేట్ లెవెల్ కు ఎంపికయ్యారు. అబాకస్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అబాకస్ టీచర్స్‌ని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర స్కూల్ ప్రిన్సిపల్ భవాని, సీఏవో సురేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి వైపు సర్పంచులు అడుగులు వేయాలి

## -గ్రామీణ వైద్యుల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

నల్లబెల్లి, డిసెంబర్ 29,ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు గ్రామాల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని గ్రామీణ వైద్యుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేంద్రుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ఉప సర్పంచ్ గుమ్మడి వేణులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు ఊట్కూరు చక్రపాణి



అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులు రాజకీయంగా సామాజికంగా రాణిస్తున్నారని అదేవిధంగా అన్నివేళలా సేవలందిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుడు నాగెల్లి ప్రకాష్ సతీమణి జ్యోతి ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కుసుంబ రఘుపతి కూతురు విశ్వతేజ వార్డు మెంబర్గా గెలుపొందడంతో ఆయనకు సైతం శాలువా తప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాబోయిన స్వామినాథ్. స్థానిక మండల కోశాధికారి ఎండి సుబానుద్దిన్ మండలంలోని అన్ని గ్రామాల గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచిని సన్మానించిన ఉపాధ్యాయులు

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఇటీవల నల్లబెల్లి నూతన సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరించిన, గతంలో విద్యారంగంలో పనిచేసిన నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్ లను నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉడుత రాజేందర్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన



ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా కృషిచేసి, నల్లబెల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, చందా రాజేందర్, శనిగరం శ్రీనివాస్, సతీష్, జన్ను శ్రీనివాసులు, బలరాం నాయక్, లక్కార్స్ ఈశ్వర్, మనోహర్ స్వామి, కుమారస్వామి, గ్రామస్తులు బూస లక్ష్మణమూర్తి, సాల్మన్, నన్నసాహెబ్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధీ హామీపై కేంద్ర ప్రభుత్వ నూతన జీవోను రద్దు చేయాలి




నర్సంపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకములో గాంధీజీ పేరును తొలగించి రామ్‌జి పేరు పెట్టాలని తీసుకువచ్చిన జీవోను రద్దు చేయాలని బహుజన రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో పేదలకు ఉపాధి హామీకి సంబంధించి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం తెచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్‌రాజుగార్ రాజీ వికామిషన్ గ్రామీణ్ జి రామ్ జీకొత్త చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రమేష్, మంచాల వెంకటేశ్వర్లు, ఎండి సాహిదా, కొండిరాజు, బుర్రి సాంబలక్ష్మి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పరామర్శ



ఖానాపురం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ప్రమాదవశాత్తు కాలుకు గాయమవ్వడంతో విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కౌశిక్ రెడ్డిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. వీరివెంట మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , బీఆర్ ఎస్ నాయకులు లచ్చిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

నల్లబెల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



గ్రామంలో మౌలిక వసతుల కల్పనె ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడతామని మూడు చెక్కలపల్లి సర్పంచ్ సఫావట్ కవిత దేవు నాయక్ పేర్కొన్నారు. సోమవారం మాన్సింగ్ తండా రోడ్డు నుండి మూడు చెక్కలపల్లి గ్రామం వరకు రూ.1.60 లక్షల పనులను ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలలోని మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. గత కొంతకాలంగా ఈ రహదారి గుంతలమయంగా మారి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఈ ఇబ్బందులను అధిగమించేందుకే ఈ సీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెహ్రూజీ, వార్డు సభ్యులు శ్రీను నాయక్, ప్రేమ్ కుమార్, రవీందర్, లక్ష్మణ్, రమేష్. స్థానికులు సురేష్, శివారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నరసింహ చారి, బొజ్జా నాయక్, సతీష్, బక్ష వెంకన్న, మంజుల, శేఖర్, మైనుద్దీన్, ఏకాంతం, కార్తీక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హోమాదియాగాలతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** మండలంలోని నైన్ పాక గ్రామంలో పురాతన ఆలయమైన నాపాక ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు హోమాది యాగాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వైకుంఠ ఏకాదశి నీ పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ ఆలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను గ్రామస్తులు నిర్వహిస్తూ ఉంటారు. మూడు రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలకు మండలం నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరులు వెళ్లి ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం ఆనవాయితీ. సోమవారం బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవతామూర్తులకు మొదటి రోజు



గణపతి పూజ, హోమాది యాగాలు ప్రధానార్చకుడు పెండ్యాల ప్రభాకరాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ కట్టకోళ్ల మొండయ్య, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ నక్క భాస్కర్, కాను రామ కుమారస్వామి, కాసం మాధవి రాజిరెడ్డి, పాశం పుష్పలత లు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుండి ఉత్తర ద్వార ప్రత్యేక దర్శనాలు కొనసాగుతాయని చైర్మన్ తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయంలో నిర్వహించే పూజలు, జాతర కార్యక్రమాలను విజయవంతం చేయాలని చైర్మన్ కట్టె కోళ్ల మొండయ్య, సర్పంచ్ నక్క భాస్కర్ లు కోరారు.

## డిజేలకు పర్మిషన్ లేదు

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 29, ప్రభాత వార్త:**



మండలంలోని వివిధ గ్రామాల్లోని డిజే నిర్వాహకులతో డిసెంబర్ 31 దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై అశోక్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డిజేలకు డిసెంబర్ 31వ రోజు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుండా డిజే నిర్వహించిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కిశోర బాలబాలికలను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలి

### సర్పంచ్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు

**చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** కిశోర బాలబాలికలను ప్రైవేటు బడుల్లోకి పంపకుండా అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించాలని మండలంలోని బావు సింగ్ పల్లి సర్పంచ్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు సోమవారం గ్రామంలోని చెంచు కాలనీలో టీచర్స్ రజిత, శ్రీలత ల ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఉప సర్పంచ్ చంద్రమౌళి, సూపర్వైజర్ జయప్రద లు హాజరై పలు సూచనలు చేశారు. అంగన్ వాడి కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్ రాజేశ్వర్ రావు హామీ ఇచ్చారు. అంగన్ టీచర్లు సమయపాలన పాటించి, కేంద్రాలను నిర్వహించాలని ఆదేశించారు. రిపబ్లిక్ డే సందర్భంగా కిషోర్ బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం నలుగురి పిల్లలకు అన్నప్రసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా తొలి సమావేశానికి హాజరైన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు అంగన్ వాడి సూపర్వైజర్, టీచర్లు బొకేలు ఇచ్చి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## కాడెద్దును కోల్పోయిన రైతుకు నష్టపరిహారం పంపిణీ

**చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:**



మండలంలోని జడల్ పేట గ్రామ శివారు గాంధీనగర్ గ్రామానికి చెందిన రైతు బొట్ల రాజ పోచయ్య కు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ 10 వేలను అటవీ శాఖ అధికారులు పంపిణీ చేశారు. పెద్దపులి దాడిలో రాజ పోచయ్య కాడెద్దు మృతి చెందిన సంగతి తెలిసిందే ఈ మేరకు సోమవారం డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, డి ఆర్ ఓ రత్నమాల చేతుల మీదుగా రూ 10 వేల నగదు ను అందించారు. మిగతా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం జీవో ఆధారంగా విడుదలైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ములుగు చేరిన పెద్దపులి

### జాకారం నర్సరీలో పాదముద్రల గుర్తింపు

### తిరిగి అదే దారిలో వచ్చే అవకాశం ఉంటుంది

### అప్రమత్తత అవసరమని ఫారెస్ట్ అధికారులు సూచన

**చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** మండలంలోని జడలు పేట గ్రామ శివారు అటవీ ప్రాంతంలో శనివారం సంచరించిన పెద్దపులి ములుగు జిల్లాకు చేరుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు నవీన్ రెడ్డి, రత్నజ్యోతి లు తెలిపారు. మండలంలోని గాంధీనగర్ కు చెందిన బోట్ల రాజపోచయ్య కాడెద్దు పై పెద్దపులి దాడి చేసి చంపిన విషయం తెలిసిందే. దీంతో మండల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై బిక్కుబిక్కుమంటూ ఆదివారం రాత్రిని గడిపారు. జడల్ పేట గ్రామ శివారులోని వ్యవసాయ పొలం వద్ద కాడెద్దు పై దాడి చేసింది పెద్దపులిగా గుర్తించారు. ఇక్కడ దాడి చేసిన పెద్దపులి రేగొండ మండలం మడతపల్లి, కొత్తపల్లి, బాగిర్తి పేట మీదుగా ములుగు జిల్లా పందికుంట, జాకారం సమీపంలో ఉన్న నర్సరీలో పెద్దపులి ఆనవాళ్లను గుర్తించినట్లు డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, డిఆర్ఓ రత్నజ్యోతి లు ప్రభాతవార్తతో తెలిపారు. అయితే పెద్దపులి చిట్యాల మండలం జడల్ పేట గ్రామ శివారు వ్యవసాయ భూముల నుండి రేగొండ మండలం మీదుగా ములుగు జిల్లా కు చేరుకున్న విషయాన్ని తాము ఖచ్చితంగా నిర్ధారించినట్లు చెప్పారు. ములుగు జిల్లాకు చేరుకున్న పెద్దపులి దానికి అనుకూలమైన ప్రదేశాలు లేనియెడల తిరిగి అదే దారిలో వచ్చే అవకాశాలు ఉంటాయని వ్యక్తం చేశారు. మండల ప్రజలు పెద్దపులి సంచార స్థావరం తెలుసుకునేవరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా పంట పొలాలకు వెళ్లే రైతులు ఒంటరిగా వెళ్లకూడదని, పశువులను అటవీ ప్రాంతంలో కి తీసుకు వెళ్ళ రాదని సూచించారు. పొద్దు పోయేవరకు వ్యవసాయ పొలంలో కూలీలు ఉండకుండా సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. పశువులను వ్యవసాయ పొలం వద్ద కట్టి వేయకుండా, ఇంటి ఆవరణలో కట్టుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు పులి ఎదురైనప్పుడు పరిగెత్తకుండా గుంపులుగా అరుపులు చేయాలని తెలిపారు. పెద్దపులి సంచార సమాచారం తెలిస్తే అటవీ శాఖకు గాని, పోలీసు అధికారులకు గానీ సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. పెద్దపులి తిరిగి చిట్యాల మండలానికి వచ్చే అవకాశాలపై ప్రభాతవార్త వివరణ కోరగా రావచ్చు... రాకపోవచ్చు అప్రమంతత అవసరమని వివరణ ఇచ్చారు. పెద్దపులి ములుగు జిల్లాకు ప్రవేశించింది అనే సమాచారం అందుకున్న మండల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృత కుటుంబానికి పలువురి పరామర్శ

**భూపాలపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని పర్సనల్ విభాగంలో ఆఫీస్ సూపరిండెంట్గా పనిచేసిన దాసరపు సంజీవరావు ఇటీవల అకాల మరణం చెందారు. ఆయన మృతికి సంతాప సూచకంగా సోమవారం సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి ప్రకటించారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు, లైసెన్ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర రావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, బ్రాంచ్ కార్యదర్శి మండల శ్రీనివాస్, కిష్ట స్వామి, ప్రణయ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయమల్లు భద్రయ్య పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి క్లరికల్ స్టాఫ్ ఆర్థిక సహాయం

**భూపాలపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి పర్సనల్ విభాగంలో ఆఫీస్ సూపరిండెంట్ గా పనిచేసిన దాసరపు సంజీవరావు ఇటీవల మృతి చెందడం జరిగింది. సోమవారం దశదిన కర్మ సందర్భంగా ఆయన స్వగృహంలో సింగరేణి క్లరికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేకరించిన 1,05,000 నగదును ఆ సంఘం ప్రధాన కార్యదర్శి భోగ రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు. అంతకుముందు ఇటీవల మృతి చెందిన సంజీవరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గాలి రాజు, ప్రణయ్, బండి శివ, సంపల్లి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాడెద్దును కోల్పోయిన రైతుకు నష్టపరిహారం పంపిణీ

**చిట్యాల, డిసెంబర్ 29 ప్రభాతవార్త:** మండలంలోని జడల్ పేట గ్రామ శివారు గాంధీనగర్ గ్రామానికి చెందిన రైతు బొట్ల రాజ పోచయ్య కు తక్షణ ఆర్థిక సహాయం కింద రూ 10 వేలను అటవీ శాఖ అధికారులు పంపిణీ చేశారు. పెద్దపులి దాడిలో రాజ పోచయ్య కాడెద్దు మృతి చెందిన సంగతి తెలిసిందే ఈ మేరకు సోమవారం డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, డి ఆర్ ఓ రత్నమాల చేతుల మీదుగా రూ 10 వేల నగదు ను అందించారు. మిగతా ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం జీవో ఆధారంగా విడుదలైన ఆర్థిక సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# ధర్మన్న ఆశయాన్ని కొనసాగిద్దాం

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమ నేత ధర్మన్న ఆశయాన్ని కొనసాగిద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. సోమవారం చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన కొండపల్లి గోపాల్‌రావు నగర్ కాలనీలో స్థూపం వద్ద జరిగిన ధర్మన్న 25వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మన్న చేసిన సేవలు మరువలేనివని, దొరల పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 18న ఖమ్మం జిల్లాకేంద్రంలో ఐదు లక్షల పార్టీ శ్రేణులతో కలసి భారీ సభ నిర్వహించడం జరుగుతుందని పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.అజయ్‌సారథి, నీరజారెడ్డి, రంజిత్‌రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, పాండురంగాచారి, వెంకన్న, సందీప్, రవి, శ్రావణ్, ఫాతిమా, లింగ్య, రమేష్, వేణు, ప్రవీణ్, అశోక్, చిరంజీవి, నారాయణ, పాల్, శంకర్, శ్రీనాధ్, రఫీ, చిందిరాల జ్ఞానేశ్వర్, చరిత్‌రెడ్డి, ధర్మచరణ్‌రెడ్డి పాల్గొన్నారు.






## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు

మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



ఆయిల్‌ఫామ్, ఉద్యాన పంటల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి జీనుగు మరియన్న అన్నారు. సోమవారం కోండా లక్ష్మణ్ బాపూజి ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలతో మండలంలోని పలు గ్రామాల్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూడిద బూజు తెగులు, ఎండుతెగులు, తెల్లదోమ, పేను బంక రసంపీల్చే వాటి నుండి ఉద్యాన పంటలను సకాలంలో సంరక్షించుకోవాలని తెలిపారు. రైతులు ఎత్తుమడులు, మల్చింగ్, సేంద్రియ ఎరువులు, ఫెర్టిగేషన్స్, వేపనూనె, పంట మార్పిడి తదితర విషయాలను పాటించాలన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సురేష్, సాయికృష్ణ, నిఖిల్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## యూరియా యాప్ కష్టాలు.. రైతులకు నష్టాలు

చిన్నగూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



యూరియా కొరతను అధిగమించేందుకు, అవసరం ఉన్నంత మేరకు వినియోగించేందుకు ప్రభుత్వం కొత్త నిబంధనలతో యూరియా యాప్ తీసుకొచ్చి కొత్త కష్టాలు పెడుతుంది. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొత్తగా వచ్చిన యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలంటే రైతులకు అవగాహన లేక అదేవిధంగా యాప్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాప్ వస్తే రైతులకు లాభం జరుగుతుందో లేదో కాని ఇప్పుడు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం చిన్నగూడూరు మండల ఏవో భాస్కర్ మరల యూరియా కార్డు ద్వారా పోలీస్ పహార మధ్య రైతులకు యూరియా పంపిణి చేశారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సొసైటి చైర్మన్

బయ్యారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



బయ్యారం మండంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన అంతర్జాతీయ ఫొటోగ్రాఫి అవార్డు గ్రహీత పిల్లి సతీష్ ఆకస్మికంగా మరణించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి సతీష్ పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లి సతీష్ ఫొటోగ్రాఫర్‌గా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంచిపేరు సంపాదించారని, వారి ప్రతిభతో అంతర్జాతీయ ఫొటోగ్రాఫి అవార్డు అందుకున్నారని అలాంటి వ్యక్తి ఈ రోజు మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. అనంతరం మండలకేంద్రంలో తాపి మేస్త్రీ కాకి బిక్షం, రామూర్తి తల్లి రామనర్సమ్మ సోమవారం మృతిచెందగా వారి పార్ధివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బయ్యారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



మండలంలోని రైతులు యూరియా కోసం వ్యవసాయ శాఖ జారీ చేసిన ఆప్‌ను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతులు మొబైల్‌ఫోన్‌లో ప్లేస్టోర్‌లో ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ఫోన్‌నెంబర్ ద్వారా వచ్చే ఓటిపి అనంతరం పాస్‌బుక్ నంబర్ నమోదు చేసుకోవాలన్నారు. ఇంట్లో ఉండి ఆప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని, మీకు అందుబాటులో ఉన్న షాప్‌ను సెలెక్ట్ చేసుకొని యూరియా పొందాలన్నారు. ఎలాంటి సహాయం కావాలన్నా టోల్ ఫ్రీ నెంబర్ 18005995779కు సంప్రదించాలని సూచించారు.

## ఎన్నిక ఏదైనా ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలు

రాయపర్తి ప్రభాతవార్త డిసెంబర్ 29



బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా అసత్య ప్రచారాలను మానుకోవాలి పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీధీ మూడవ స్థానం గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గార్ల ఆదేశాల మేరకు..మహబూబ్ నగర్,బంధన్ పల్లి, కొత్తూర్ గ్రామాలలో.. మహబూబ్నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెండ్లి మొగిలి,బదనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసాటీ కిషన్,మరియు కొత్తూరు గ్రామపార్టీ అధ్యక్షుడు కందికట్ల యాకయ్య గార్ల ఆధ్వర్యంలో.. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు,సన్మానం చేసి,శుభాకాంక్షలు తెలిపి, త్వరలో రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలనూ సమంజసం చేసిన. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నిక ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల పైన ప్రజల నుండి విశేషా స్పందన లభిస్తుందని అందుకు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ప్రత్యక్ష సాక్షాలుగా నిలిచాయి అన్నారు,సర్పంచ్ ఎన్నికలపై ఎర్రబెల్లి దయాకర్ రావు,బీఆర్ఎస్ సోషల్ మీడియా బూటకపు ప్రచారాలు మానుకోవాలని,పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానంలో నిలిచిందన్న విషయాన్ని మర్చిపోద్దని హెచ్చరించారు,రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో.. బ్లాక్ అధ్యక్షుడు హమ్య నాయక్, వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ ఉపాధిహామి చట్టాన్ని కొనసాగించాలి

బయ్యారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త:



గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే చట్టబద్ధ హక్కును రద్దుచేసే కుట్రలో భాగమే కేంద్ర ప్రభుత్వం సిఇజి రామ్‌జి చట్టాన్ని తీసుకవస్తుందని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని అదే పేరుతో కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు తిరుమల సుధాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2005లో యుపిఏ ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని తీసుకొచ్చిందని గత 20సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా పేదలు ఉపాధి పొందుతూ జీవనభృతి కలిగి ఉంటున్నారన్నారు. వందరోజుల పనిదినాలు కలిగిన చట్టాన్ని 200రోజులకు పెంచాలని డిమాండ్ చేస్తున్న క్రమంలో ఉన్న చట్టాన్ని రద్దు పరుస్తూ విబిజి రామ్‌జి పేరుతో అనేక షరతులతో కూడిన కొత్త చట్టాన్ని రూపొందించి రాజ్యాంగ ఉల్లంఘనకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని సుధాకర్‌రెడ్డి విమర్శించారు.

## జాతీయస్థాయికి ఎంపికైన గార్ల విద్యార్థి

గార్ల, డిసెంబర్ 29, ప్రభాతవార్త:

రాజస్థాన్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి అండర్-19విభాగం బాస్కెట్‌బాల్ క్రీడలకు గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పిల్లలమర్రి వెంకటసాయి ఎంపికైయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ చాంప్ల, అద్యాపక బృందం వెంకటసాయిని శాలువాతో సత్కరించారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో రాణిస్తే సరైన గుర్తింపు వస్తుందన్నారు.



## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### మాజీ సర్పంచుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

*ఇనుగుర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

నేటి నుండి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంలో ఇనుగుర్తి మండల పరిధిలోని సర్పంచులను ఎస్సై కర్ణాకర్ణిగా



ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు దార్ల రాంమూర్తి, గాయపు జైపాల్ రెడ్డి, మామిడి శోభన్ బాబు, బానోత్ రామన్న నాయక్ లు మాట్లాడుతూ.. వారి పాలక వర్గాల సమయం ముగిసి రెండేండ్లకు పైగా దాటి ప్రస్తుతం కొత్త పాలక వర్గాలు ప్రమాణ స్వీకారాలు చేసినప్పటికీ ఇంకా ఒక్కో గ్రామ పంచాయితీ పరిధిలో దాదాపు 10 నుండి 30 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉంచి ప్రభుత్వ మాజీ సర్పంచుల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విధానానికి ఇకనైనా స్వస్తి పలికి వెంటనే ఇంకా జాప్యం చేయకుండా పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేసి అప్పులపాలైన మాజీ సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఇదే విధానం కొనసాగితే ప్రస్తుతం ఎన్నికైన సర్పంచులు సైతం కొత్తగా పంచాయితీ పరిధిలో పనులు చేపట్టాలంటే బిల్లులు విడుదలైతాయో కావో అన్న సందేహాలు నెలకొనే పరిస్తితులు ఉన్నాయన్నారు.

## మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు

*ఇనుగుర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

గొర్రెలు, మేకలు ఆరోగ్యానికి నట్టల నివారణ మందులను తప్పకుండా వేయించాలని ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం సర్పంచ్ రాయిలి భవాని శేఖర్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉచితంగా



సరఫరా చేస్తున్న నట్టల మందును సోమవారం గ్రామంలో గొర్రెలు, మేకలకు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. నట్టల మందు వినియోగంతో పశువుల్లో ఉండే పురుగులు నివారించబడతాయని, తద్వారా వాటి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల జీఎంపీఎస్ అధ్యక్షుడు చిన్నాల కట్టమల్లు, గ్రామ సోసైటీ అధ్యక్షుడు నర్ర సుధాకర్, ఎల్లయ్య, లింగయ్య, యాకాంబ్రం, అశోక్, వెంకన్న, దేవేందర్, యాకన్న, మల్లయ్య, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేయూలో వీర్‌బాల్ దివస్ పోస్టర్ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్, సోషాలజీ, సోషల్ వర్క్ విభాగాలు సంయుక్తంగా జనవరి 3, 2026న నిర్వహించనున్న "వీర్ బాల్ దివస్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రో. మామిడాల ఇస్తారి, కేయూ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రో. తాళ్ళపల్లి మనోహర్, సోషాలజీ, సోషల్ వర్క్ విభాగాధిపతి డా. ఎం. స్వర్ణలత, ఆ విభాగపు ఆచార్యులు డా. కే. సుభాష్,



డా. కే. ప్రసన్న, డా. ఎస్. సాహితీ, ఎం. జాస్మిన్, బి. రజిత ఎన్. ఎస్. ఎస్ కోఆర్డినేటర్ ప్రో. ఈసం నారాయణ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రార్ ప్రో. వి. రామచంద్రం మాట్లాడుతూ, మినిస్టర్ ఆఫ్ వుమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం దేశంకోసం, ధర్మంకోసం కేవలం 7సంవత్సరాల వయసులో ప్రాణాలను త్యాగంచేసిన జోరావర్ సింగ్ ఫతేసింగ్‌ల స్మారకార్థం "వీర్ బాల్ దివస్" ను జనవరి 3న కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నేరస్తులకు ఎలాంటి పైరవీలకు తావు లేదు

### -సాధ్యమైన సమస్యలు మాత్రమే పరిష్కరించాలి

### -మేజర్ సమస్యల్లో అతిగా జోక్యం చొప్పించవద్దు-ఎస్ఐ వంశీకృష్ణ

*సంగెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

నేరస్తులకు ఎలాంటి పైరవీలకు తావు లేదని సంగెం ఎస్ఐ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇటీవల స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లతోపాటు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు కలిసి 33 గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సంగెం మండల ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎస్సై వంశీకృష్ణ లను విడుతల వారీగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం సర్పంచ్ కరుజుగుత్త గోపాల్, ఉప సర్పంచ్ సోలగుడి రఘు, సర్పంచ్ సోలగుడి ప్రవీణ్ తో పాటు వార్డ్ మెంబర్లు కలిసి తాసిల్దార్ రాజకుమార్, ఎస్సై వంశీకృష్ణ లను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్లను ఉద్దేశించి ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ ముందుగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లకు, పాలకవర్గానికి పేరుపేరునా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విధంగా మాట్లాడుతూ నేరస్తులకు ఎలాంటి పైరవీలకు తావు లేదని, నేరం చేసిన వారికి సహాయ సహకారం అందించవద్దని, రాజకీయ నాయకులతో సిఫారసులకు తావివ్వ కూడదని, చట్టానికి సహకరించాలని ఆయన కోరారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలను సాధ్యమైనటువంటి సమస్యలను మాత్రమే పరిష్కరించాలని, ఏమైనా మేజర్ సమస్యలు గానీ, క్రైమ్ సంఘటనల్లో గాని అతిగా జోక్యం చేసుకోవద్దని, ఏమైనా జటిలమైన సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్కు పంపించాలని ఆయన సర్పంచులకు పెద్దమనుషులకు పత్రిక ద్వారా సందేశాన్ని పంపారు. ప్రతి గ్రామంలో నేర సంఘటనలు, దొంగతనాలు, మధ్యము, డ్రగ్స్ సేవించి బజారులో గొడవలకు దారి తీసే అటువంటి సంఘటనలు జరగకుండా నిఘా విభాగం సీసీ కెమెరాలు తూచా తప్పకుండా అమర్చాలని అలాగే ప్రతి వీధిలో కూడా కెమెరాలు ఏర్పాటు చేసి నేరాలను అదుపులోకి తెచ్చుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కల్పించుకుంటూ ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు, రాజకీయ నాయకులు చట్టానికి సహకరించి నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగరాజు మహేష్ చంద్ర, వార్డ్ మెంబర్లు రంగరాజు అరుణ, అశోక్, ఇటికాల రాములు, ముత్యాల రాణి, బుట్టి కుమారస్వామి, గోదల ఈశ్వర్, ఇటికాల సమ్మక్క, కరుజుగుత్త రవీందర్, రాణి, ముత్యాల రామనీల, మోడెం సతీష్, నాయకులు బత్తుల బక్కయ్య, ఇటికాల సుమన్,




మైనాల రవీందర్, అవినాష్, సోలగుడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ సోలగూడి రఘు, కరుజుగుత్త గోపాల్, ఇటికాల వీరయ్య, యూత్ నాయకులు సోలగూడి ప్రమోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో, ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మీపురం

### సర్పంచ్ లక్ష్మీపురం గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

*ఇనుగుర్తి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల ఎంపీడీవో పార్థసారథి, ఎమ్మార్వో సుంకరి శ్రీనివాసులు లను లక్ష్మీ ్మపురం సర్పంచ్ ముదిరెడ్డి కళావతి శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత మొదటి సారి మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం సంతోషకరమన్నారు. అదే విధంగా ఇనుగుర్తి మండలంలో భాగమైన లక్ష్మీ ్మపురం గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా నిధులు, సంక్షేమ పథకాల విషయంలో పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ ప్రజలు, కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.







## పాఠశాల అభివృద్ధికి నూతన పాలకవర్గం సహకారం తప్పనిసరి

### పి ఆర్ టి టి ఎస్ మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్

*నర్సింహులపేట డిసెంబర్ 29 ప్రభాతవార్త*

పాఠశాల అభివృద్ధికి నూతన పాలకవర్గం సహకారం తప్పనిసరి అని పి



ఆర్ టి ఎస్ మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు సోమవారం మండలంలోని పడి పడి గ్రామంలో నూతన పాలకవర్గం సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలపేతం కావాలంటే పాలకవర్గం ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి వార్డు సభ్యులు శ్రీశైలం సునీల్ రెడ్డి యాకయ్య తదితరులు ఉపాధ్యాయులు శ్రీనివాస్ మురళీధర్ తిరుపతయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## లోక్యతండ గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ రాజేందర్ నాయక్

*నరసింహుల పేట డిసెంబర్ 29 ప్రభాతవార్త*



లోక్యతండ గ్రామపంచాయతీని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దానని సర్పంచ్ రాజేందర్ నాయక్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని లోక్యతండ గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి దశలవారీగా ప్రజలు గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

## పెంకుటిల్లు దగ్ధం

*పర్వతగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



మండలంలోని చెరువుకొమ్ము తండాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక పెంకుటిల్లు కాలిపోయింది. బాధితుడు బానోత్ జనార్ధన్ కుటుంబం ఉదయం పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో మెయిన్ వైర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న 2 క్వింటాళ్ల బియ్యం, వెండి బంగారు నగలు, సర్టిఫికెట్లు అన్నీ కాలిపోయాయి. 1 లక్ష ఆస్థి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. బాధితునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

## ప్రత్యామ్నాయ ఫ్రంట్ కోసం ఎంసిపిఐయు కృషి

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మనువాద కార్పోరేట్ పెట్టుబడిదారీ దోపిడి పాలకవర్గానికి వ్యతిరేకంగా అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకమై ప్రత్యామ్నాయ ఫ్రంట్‌గా ఏర్పడే దిశగా ఎంసిపిఐయు పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గూడూరులో సోమవారం జరిగిన ఎంసిపిఐయు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వందేళ్ల కమ్యూనిస్టు ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ జాతీయ రాజకీయ పరిస్థితుల్లో చీలికలైన అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావడం కోసం



ఎంసిపిఐయులో వేరువేరు కమిటీలుగా పని చేస్తున్నవారందరు ఒక్కటి కావడం జరిగిందని, ఈ క్రమంలో జనవరి 17, 18 తేదీల్లో హైదరాబాద్‌లో జాతీయ నిర్మాణ సమావేశం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఇదే క్రమంలో ఫిబ్రవరి 23, 24 తేదీల్లో రాజస్థాన్ జోద్‌పూర్‌లో ఆలిండియా యూనిట్ కన్వెన్షన్ జరగనుందన్నారు. ప్రజాసంఘాల విలీనంలో భాగంగా ఏప్రిల్ 11 నుండి 13 పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో యువజన ఆలిండియా మహాసభ, మే 13, 14 తేదీల్లో వరంగల్‌లో ఆలిండియా రైతు మహాసభలు జరపనున్నట్లు తెలిపారు. ఇలా ఇంకా పలు కమ్యూనిస్టు పార్టీలతో ఎంసిపిఐయు ఏకీకరణ కోసం కృషి చేస్తున్నదని, వందేళ్ల కమ్యూనిస్టు ఉత్సవాలు పేరుకు మాత్రమే కాకుండా చిత్తశుద్ధితో, న్యాయంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆస్తులు కూడబెట్టుకోవడానికి, పదవుల కోసం కమ్యూనిస్టు పార్టీలను చీల్చడానికి పని చేస్తున్న శక్తులను ఒంటరి చేయడం కోసం కృషి చేస్తున్న వారికి మద్దతుగా నిలిచేందుకు వామపక్ష, సామాజిక, ప్రజాతంత్ర శక్తులు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శులు కంచ వెంకన్న, నూకల ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఈసం రామన్న, కటకం బుచ్చిరామయ్య, గుండెగాని సత్తయ్య పాల్గొన్నారు.

## హైవే వెంట ఉన్న చెత్త తొలిగింపు

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని జాతీయరహదారిపై ఉన్న మర్రిమిట్ట గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ తన విధుల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ఒకవైపు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను తాను ప్రమాణస్వీకారం చేసిన మరుసటి రోజు నుండే ప్రారంభించిన ఈ గ్రామ సర్పంచ్ ప్రస్తుతం తన విధుల వైపు కూడా ధృష్టి సారించారు. మర్రిమిట్ట గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన బానోతు పున్నంచందర్ ఎన్నికల ముందు గ్రామ ప్రజలకు కొన్ని హామీలిచ్చారు. ఎవరి ఇంట్లో ఆడపిల్ల జన్మించినా, ఎవరైనా మృతి చెందినా, శుభకార్యాలు జరుపుకున్నా తన వంతు సహకారమందిస్తానని మాటిచ్చారు. గెలిచిన తర్వాత ఆ మాట నిలబెట్టుకున్నాడు కూడా. రెండు రోజుల క్రితం ఆ గ్రామానికి చెందిన ఓ మహిళ ఆడపిల్లకు జన్మనివ్వగా ఆసుపత్రికి వెళ్లి మరీ తను చెప్పిన ప్రకారం ఆర్థికసాయమందించాడు. అదేవిధంగా గ్రామంలో మృతి చెందిన ఓ మహిళ కుటుంబ సభ్యులకు కూడా ఆర్థికసాయమందించాడు. ఇదిలా ఉండగా తమ గ్రామం మీదుగా ఉన్న హైవేకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు, చెత్తాచెదారం కూడా సర్పంచ్ దగ్గరుండి డోజర్ సాయంతో సోమవారం తొలిగించారు.



## దామెరకుంట పంచాయతీ కార్యదర్శిపై డీపీఓకు ఫిర్యాదు..

**-తప్పుడు ధృవపత్రం జారీ చేశారని ఆరోపణ**


**-పంచాయతీ కార్యదర్శిపై విచారణకు ఆదేశించిన డిఎల్‌పీఓ**

**-ధూపదీప నైవేద్యం పోస్టు దరఖాస్తుపై వివాదం**

**-కార్యదర్శిపై చర్యలు కోరిన ఫిర్యాదుదారుడు**

*కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని దామరకుంట గ్రామపంచాయతీ కార్యదర్శిపై జిల్లా పంచాయతీ అధికారికి అదే గ్రామానికి చెందిన కట్ట సురేష్ బాబు అనే వ్యక్తి సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన వేరొక వ్యక్తి స్థానికంగా ఉన్నటువంటి హనుమాన్ దేవాలయంలో గతకొన్నేళ్ళుగా సేవ చేస్తున్నట్లుగా ధ్రువీకరించి తప్పుడు పత్రాన్ని కార్యదర్శి జారీ చేశారని అన్నారు. అలా జారీ చేసిన పత్రంతో సదరు వ్యక్తి ఇటీవల వెలువడిన ధూప దీప నైవేద్యం పోస్టుకు దరఖాస్తు చేసుకున్నట్లు తమకు సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి సంబంధిత కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని డిఎల్పీఓ హామీ ఇచ్చినట్లు సురేష్ బాబు వెల్లడించారు.



## డీసీసీ అధ్యక్షుడు కరుణాకర్‌కు ఘన సన్మానం

*కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కాటారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా నియామకమైన డీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్‌ను ఎస్సీ సెల్



మండల అధ్యక్షుడు గద్దల రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా నూతనంగా నియామకమైన డీసీసీ అధ్యక్షుడు కరుణాకర్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారితో పాటు గంగారం గ్రామశాఖ అధ్యక్షులు నీలాల రాజు, వార్డు సభ్యులు మంతెన వసంత్, సీనీయర్ నాయకులు నీలాల సమ్మయ్య, నీలాల బాబు, అనేష్, పప్పుల రవిలు పాల్గొన్నారు.

## బూడిదపల్లి అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

*కాటారం, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బూడిదపల్లి నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-సురేష్, ఉప సర్పంచ్ పాలరాపు వెంకటస్వామిలు సోమవారం ముగ్గుపోసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈ సాయిలు, ఏఈ సతీష్, ఇంచార్జ్ సీడిపిఓ వీణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, మాజీ ఎంపీటీసీ శనిగరం ముత్తయ్య, గంధం బాలరాజు, భీమరాజు, పొన్న నారాయణ, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, గ్రామస్థులు పాల్గొన్నారు.






## చంద్రుగూడెంలో దొంగతనం బంగారం, వెండి చోరీ

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఐకెపి ఉద్యోగి పర్వీన్ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంటిని టార్గెట్ చేసిన దొంగలు అర్ధరాత్రి వేళ ఇంటి తలుపులకున్న తళాలు ధ్వంసం చేసి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాలు తెరిచి అందులో ఉన్న బంగారు, వెండి నగలు, కొంత నగదును దోచుకువెళ్లారు. గూడూరు ఎస్ఐ



గిరిధర్‌రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన పర్వీన్ ఈనెల 28న హనుమకొండలోని బంధువుల ఇంట్లో జరిగే వివాహ వేడుకకు హాజరయేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లింది. వివాహ వేడుక అనంతరం తిరిగి సోమవారం ఉదయం ఇంటికొచ్చిన పర్వీన్ ఇంటికి వేసిన తాళం కట్ అయి కిందపడి ఉండడాన్ని చూసి అవాక్కయింది. ఇంట్లోకి వెళ్లి చూడగా మూడు బీరువాలతో పాటు డ్రెస్సింగ్ టేబుల్‌లు తెరిచి ఉండి అందులోని వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉండడంతో బీరువాల్లో పెట్టి ఉంచిన బంగారం, వెండి ఆభరణాలు, కొంత నగదు చోరీకి గురైనట్లు గుర్తించి కన్నీటి పర్యంతమైంది. సమాచారం అందుకున్న సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు చోరీ జరిగిన ఇంటికి చేరుకొని ఇంట్లో పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు. ఆ ఇంట్లో అమర్చి ఉన్న సిసి టివి పుటేజీలను, ఆ పక్క ఇళ్లల్లో కూడా ఉన్న సిసి టివి పుటేజీలను పరిశీలించారు. కాగా బీరువాల్లో ఉన్న 5 తులాల బంగారం, 20 తులాల వెండితో పాటు నగదును దొంగలు ఎత్తుకువెళ్లినట్లు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసు బృందాలు గాలిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులే ఈ చోరీకి పాల్పడినట్లు సిసి టివి పుటేజీల ద్వారా గుర్తించారు. ఒక వ్యక్తి ప్యాంటు షర్టు వేసుకోగా మరొకరు నిక్కరు ధరించడంతో పాటు ముఖాలకు మాస్కులు పెట్టుకొని ఉన్నట్లు గుర్తించారు. కాగా చంద్రుగూడెంలో చోరీ సంఘటన వెలుగు చూడడంతో పట్టణవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తాళం పెట్టి ఉన్న ఇళ్లనే దొంగలు టార్గెట్ చేస్తున్నట్లు ఇటీవల జరిగిన మరో సంఘటనను బట్టి తెలుస్తున్నది.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎంపి పరామర్శ

*గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ బానోతు మంగీలాల్ మాతృమూర్తి బానోతు లింగమ్మ మృతి చెందగా మహబూబాబాద్ మాజీ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత సోమవారం ఆమె పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాతృ వియోగానికి గురైన మాజీ సర్పంచ్ మంగీలాల్‌ను ఆయన కుటుంబ సభ్యులను కవిత పరామర్శించారు. ఆమె వెంట పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ శిరీషనరేష్, ఉపసర్పంచ్ రమేష్, మూడు మోహన్, బోడ లక్ష్మణ్, పొన్నాల యుగంధర్, బిచ్చ, సత్యం, మోహన్‌రెడ్డి ఉన్నారు.



# రాష్ట్రంలో సరిపడా యూరియా

**-యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు రావొద్దు**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి తుమ్మల**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్రంలోని రైతులకు రబీ సీజన్‌కు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయగా మహబూబాబాద్ నుండి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రబీకి కేంద్రప్రభుత్వం మొత్తం 10.40లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు గాను ఇప్పటికే 5.70లక్షల మెట్రిక్ టన్నుల యూరియా



రాష్ట్రానికి వచ్చిందని తెలిపారు. గతేడాది ఈ సమయానికి 2.81లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరుగగా ఈ సీజన్‌లో రోజుకు సగటున 8692మెట్రిక్ టన్నుల చొప్పున 3.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులు కొనుగోలు చేశారని గత సీజన్ కంటే 92వేల మెట్రిక్ టన్నులు అధికం అని తెలిపారు. వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ యాప్‌ను ఐదు జిల్లాల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. యూరియా యాప్ అమలులో ఉన్న జిల్లాల కలెక్టర్‌లతో మంత్రి మాట్లాడి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. జిల్లాల వారిగా యూరియా స్టాక్, డిమాండ్, పంపిణీపై జిల్లా కలెక్టర్లు నిశితంగా పర్యవేక్షించాలని అవసరమైతే అదనపు సేల్స్ పాయింట్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా లభ్యతపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో సరిపడా యూరియా ఉందన్నారు. రైతుల సౌకర్యార్థం వ్యవసాయ కమిషనరేట్ టోల్‌ఫ్రీ నెంబర్ 18005995779ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ సూచనల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యాప్‌పై అవగాహన కల్పించాలని కేంద్రాలలో షామియానాలు, త్రాగునీరు, కుర్చీలు, అధనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయ్‌కుమార్, డిఎస్పి తిరుపతిరావు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఏఓ విజయ నిర్మల, డిహెచ్ఎస్ఓ మరియన్న పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే జైలు శిక్ష తప్పదు

**-జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్**

మహబూబాబాద్ క్రైం,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా పరిధిలో నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటూ మని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ తెలిపారు. సోమవారం ఎస్పి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ గాలిపటాల ఎగిరవేతకు యువత సిద్ధమవుతున్న వేళ ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చైనా మాంజా(సింథటిక్ దారం, గాజుపొడి కలిపిన దారం) వినియోగం వలన పక్షుల మెడలు, రెక్కలు కోసుకపోవడం, ద్విచక్ర వాహనదారులకు తగిలి గాయపడడం తద్వారా ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. చైనా మాంజా విక్రయం, వినియోగంలో పాల్గొన్న వారికి ఏడేళ్ల జైలుశిక్ష పడే అవకాశం ఉందని ఇది చట్ట విరుద్ధమన్నారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలని సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## యూరియా సరఫరా పాయింట్లను ఆకస్మిక తనిఖీ

**- యాప్ ద్వారా యూరియా అమ్మకం**

**- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :



జనగామ మండలంలోని పీఏసీఎస్ కేంద్రాలు, ఓబుల్‌కేశవాపూర్ గ్రామంలో ఉన్న యూరియా సరఫరా పాయింట్లలో యూరియా ఎరువుల లభ్యత, పంపిణీ పరిస్థితిని సోమవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా యూరియా నిల్వలు, సరఫరా విధానం, రైతులకు పంపిణీ ప్రక్రియ, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, డిమాండ్-సరఫరా సమతుల్యత వంటి అంశాలను అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూరియా బుకింగ్‌ను గూగుల్ ప్లే స్టోర్‌లో లేటెస్ట్ వర్షన్‌లో అందుబాటులో ఉన్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని దీనిద్వారా రైతులు జిల్లాలోని ఏషాప్‌లో అయిన యూరియాను బుక్ చేసుకొని కొనుగోలు చేసుకోవచ్చున్నారు.ఈ యాప్ ద్వారా జరుగుతున్న అమ్మకాలను అదనపు కలెక్టర్ పరిశీలించి యాప్‌మీద రైతులు, డీలర్స్ అభిప్రాయాలని అడిగి తెలుసుకున్నారు. బుకింగ్ ఐడిని రైతులు తప్పక డీలర్ కు చూపించాలని, అందులో వారు బుక్ చేసుకున్న సంచులసంఖ్య ఆధారంగా షాప్ యజమానులు యూరియాని అందించాలన్నారు .రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరగకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ పెంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు.వ్యవసాయ సీజన్‌లో యూరియా సరఫరా అత్యంత కీలకమని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా నిల్వలు ఉంచాలని, సరఫరా వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీఏఓ, ఎంఏఓ, పీఏసీఎస్ సిబ్బంది, సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 86 ధరఖాస్తులు వచ్చాయని వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులు



చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు డోర్నకల్ మండలం అమ్మపాలెంకు చెందిన తోట బింధు తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరారు. మహబూబాబాద్‌కు చెందిన ఎం.రాజేష్ జిల్లాలోని ఎస్సారెస్పి కెనాల్, కాలువల ప్రక్కన ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని అట్టి భూములను సంరక్షించాలన్నారు. నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన తూళ్ల సురేష్ తన తండ్రి పేరు మీద ఉన్న ఎకరం భూమిని అక్రమంగా టి.రవికుమార్ అనే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకొని వారి తండ్రి పేరుమీద వచ్చిన ఇందిరమ్మ ఇల్లును అట్టి స్థలంలో అక్రమంగా నిర్మించుకున్నారని అట్టి నిర్మాణాన్ని వెంటనే ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, జిల్లా అధికారులు కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, మరియన్న, దేశిరాంనాయక్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, హరిప్రసాద్, యాదగిరి, సబిత, సురేష్, రాజేశ్వర్, విజయ, శ్రీమన్నారాయణ రెడ్డి, కృష్ణవేణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

**-సమృద్ధిగా నిల్వలు అందుబాటులో ఉన్నాయి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




జిల్లాలో యూరియా కొరత లేదని, సమృద్ధిగా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో యూరియా సరఫరా, విక్రయాలు తదితర అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు మండల ప్రత్యేక అధికారులు, టాస్క్ ఫోర్స్ టీములు, డివిజన్ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి స్టాక్ పాయింట్ వద్ద ప్రారంభ, ముగింపు నిల్వలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి విక్రయ కేంద్రం వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో సహకార శాఖ ద్వారా 10 కేంద్రాలున్నాయని, అదనంగా 22 విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ఏఆర్ఎస్‌కే ద్వారా 18, డీసీఎంఎస్ ద్వారా 27, హకా ద్వారా 12, రిటైలర్ల ద్వారా 327 కేంద్రాలలో యూరియా విక్రయాలు జరుగుతున్నాయని వివరించారు. జిల్లాలో 2967 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టంచేశారు. జిల్లాలో వరి, మొక్కజొన్న కలిపి మొత్తం 10 రకాల పంటలు 1,26,805 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. యూరియా పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏదేని సహాయతకు వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 7893098307కంట్రోల్ రూము నంబర్‌కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ శాఖ ఏడీఏ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణీ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## -జిల్లా ప్రజావాణీలో 56 దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం మోస్ట్ అర్జెంట్ వర్క్ ఆఫ్ ది పీపుల్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల యొక్క సమస్యల దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు ఎంతో ఆశతో తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అందజేస్తారని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని సత్వర పరిష్కారం చూపడం అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు నిరక్ష్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలా దూర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలు వినిపిస్తున్నారని, వారి నమ్మకానికి తగ్గట్లుగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి అనేది కేవలం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కాకుండా, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే ముఖ్యమైన వేదికగా భావించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన 48 దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి సోమవారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రజావాణికి మొత్తం 56 దరఖాస్తులు దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం..

## -జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ చల్లా మధుసూదన్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం గర్భస్థ పిండా లింగ నిర్ధారణ నిరోధక చట్టం అమలుపై జిల్లా సలహా కమిటీతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎంఅండ్హెచ్ఓ మాట్లాడుతూ..స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే రూపాయలు 10,000/- జరిమానా జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యలు వివరాలపై ఫ్లెక్సీ పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీరు సౌకర్యము,.కల్పించాలని వైద్యుల వివరాలు రుసుముల వివరాలు గోడపై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను నమోదు చేయాలని స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రులు స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు తల్లులకు ఇంటి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఓ ఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ దేవేందర్, డాక్టర్ సుధాకర్ పీడియాట్రిషన్, డాక్టర్ సంధ్య గైనకాలజిస్ట్, ఎన్జీవో శ్యాంప్రసాద్, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# టిబి రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



టిబి రహిత జిల్లా లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో అల్ట్రా పోర్టబుల్ ఎక్స్ రే మెషీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనుమానిత టిబి కేసుల స్క్రీనింగ్ చేసేందుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సెంట్రల్ టిబి డివిజన్ నుంచి జిల్లాకు అల్ట్రా పోర్టబుల్ ఎక్స్ రే మెషీన్ మంజూరు చేశారని తెలిపారు. ఈ ఎక్స్ రే మెషీన్ ప్రధాన ఉద్దేశం జిల్లాలో గ్రామ స్థాయిలోనే అనుమానిత టిబి గ్రస్తులకు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించడం ద్వారా టిబి వ్యాధిని తొందరగా గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా 60 సంవత్సరాలు దాటిన వ్యక్తులు, షుగర్ వ్యాధి గ్రస్తులు, మద్యం మరియు పొగతాగే వారు, గత ఐదు సంవత్సరాల్లో టిబి బారిన పడి నయమైన వారు, ప్రస్తుతం టిబి చికిత్స పొందుతున్న రోగుల కుటుంబ సభ్యులు, ఎత్తుకు సరిపడ బరువు లేని వారు ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని లక్ష్యంగా పెట్టుకుని స్క్రీనింగ్ చేయనున్నట్లు తెలిపారు.అదేవిధంగా రెండు వారాలకు మించి దగ్గు, తెమడలో రక్తం పడటం, అలసట,నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులు, శరీర భాగాల్లో గుల్లలు లేదా వాపు, ఛాతిలో నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు టిబి అనుమానితులుగా భావించి ఇక నుంచి గ్రామ స్థాయిలోనే ఎక్స్ రే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ దేవేందర్, డాక్టర్ రాజేష్, డీపీవో చిరంజీవి, టిబి సూపర్వైజర్ శ్రీకాంత్, ఇంచార్జ్ డీపీసీ గణేష్, రేడియోగ్రాఫర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా పరిధిలో చైనా మంజా నిషేధం

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో చైనా మంజా నిషేధం అని,నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజా విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చైనా మంజాపై నిషేధం విధించిన నేపథ్యంలో, నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, చైనా మంజా విక్రయించే దుకాణాలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించడంతో పాటు, సాధారణ ప్రజలు, వాహనదారులు, పక్షులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం గాయపడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణాల వల్లనే చైనా మంజాపై నిషేధం విధించబడిందని జిల్లా ఎస్పీ వివరించారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా, ఎవరికీ హాని కలగని సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా చైనా మంజా విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.

# 252 జి.వో రద్దు చేయాలి

## వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## ఉమ్మడి మేడిపల్లి మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం డిమాండ్

భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 252 జి.వో వర్కింగ్ జర్నలిస్టులకు తీవ్ర నష్టం కలిగిస్తోందని, ఈ జి.వోను తక్షణమే సవరించి పాత విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి మేడిపల్లి మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం డిమాండ్ చేసింది. రెండు సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీకి రూపొందించిన 252 జి.వో చిన్న, మధ్య తరగతి పత్రికల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను పూర్తిగా నిరాశకు గురి చేస్తోందని సంఘ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జివో అమలులోకి వస్తే గతంతో పోలిస్తే అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గి, వందలాది మంది జర్నలిస్టులు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ విషయమై మేడిపల్లి తహసిల్దార్ కూ వినతిపత్రం సమర్పించిన సంఘ నాయకులు, పత్రిక రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. జర్నలిస్టుల జీవన భద్రత, వృత్తి గౌరవాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి 252 జి.వోను సవరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏదులాపురం దయాకర్, ఉపాధ్యక్షులు, ఆంజనేయులు, ప్రవీణ్, కార్యదర్శి ప్రేమ్ కుమార్, రహీం, కోశాధికారి అశోక్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు లక్ష్మీపతి, వజ్ర లింగం, రమేష్, రఫీ, అనిల్, చిరంజీవి, గంగా నరసయ్య, వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.